ప్రజాశక్తి

సోమవారం 7 ఆగస్టు 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ఇంటింటికీ షాక్



- కొనసాగుతున్న విద్యుత్ భారాలు
- అదనపు ఛార్జీల పేరుతో దోపిడీ
- బిల్లులు కట్టలేక లబోదిబోమంటున్న పేదలు

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

విద్యుత్ భారాలు, అదనపు ఛార్జీల దోపిడీతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు బిల్లులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నా, వామ పక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టడంలేదు. విజయవాడ కృష్ణలంక పరిధిలో నివాసం ఉంటున్న ఓ కుటుంబం మూడు గదులు కలిగిన ఇంట్లో మూడు లైట్లు, రెండు ఫ్యాన్లు, ఒక రిఫ్రిజరేటర్, టివి ఉపయోగిస్తుంటారు. జూలై మాసానికి గృహ అవసరాల నిమిత్తం వాడుకున్నందుకు రూ.475 చెల్లించాలని బిల్లు వచ్చింది. ఈ బిల్లులో అసలు వినియోగించకున్న విద్యుత్ ఛార్జీలకు సమానంగా అదనపు ఛార్జీలు వేయడంతో ఆ కుటుంబ యజమాని కంగుతిన్నాడు. అసలు బిల్లు రూ.255 అయితే అదనపు ఛార్జీలు రూ.220 వేశారు. ఫిక్స్‌డ్ చార్జీలు రూ.20, కస్టమర్ ఛార్జీలు రూ.50, ఎలక్ట్రిసిటీ డ్యూటీ కింద రూ.5.34, ఇంట్రస్ట్ ఆన్ ఇడి రూ.0.04, సర్‌చార్జీ రూ.25, ట్రూ ఆప్ చార్జీలు రూ.20.11, జూలై 2021 ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు రూ.64.31, జూన్ 2023 ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు రూ.40 చొప్పున బిల్లులో అదనంగా వేశారు. ఆగస్టు 19లోగా బిల్లు చెల్లించాలని లేకుంటే సెప్టెంబరు 4న విద్యుత్ కనెక్షన్‌ను తొలగిస్తామని బిల్లులో పేర్కొన్నారు. ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న ఆ కుటుంబ యజమాని ఈ బిల్లు కట్టలేమంటూ వాపోతున్నారు. ఇంచుమించు ఇదే రీతిలో మరో గృహానికి రూ.960 చెల్లించాలని బిల్లు జారీ చేశారు. దీనిలో అసలు బిల్లు రూ.693 అయితే అదనపు ఛార్జీలు రూ. 267 వేశారు. వీటిల్లో స్థిర చార్జీలు రూ.30, కస్టమర్ ఛార్జీలు రూ.50, ఎలక్ట్రిసిటీ డ్యూటీ రూ.10.26, సర్‌చార్జి రూ.25, ట్రూఆప్ చార్జీలు రూ.38.50, జూలై 2021 ఎఫ్‌పిపిసిఏ ఛార్జీలు రూ.43.50, జూన్ 2023 ఎఫ్‌పిపిసిఏ ఛార్జీలు రూ.70 చొప్పున చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. డ్రైవర్‌గా పని చేసే కుటుంబ యజమాని ఈ విద్యుత్ బిల్లుల చెల్లింపులు తలకు మించిన భారంగా మారుతున్నాయని లబోదిబోమంటున్నారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు లక్షలాది మంది చిన్న చితకా పనులు చేసుకునే వారు, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే వారు, పేద మధ్య తరగతి కుటుంబాలు ప్రభుత్వం వేస్తున్న విద్యుత్ భారాలకు కుదేలైపోతున్నాయి. తలకు మించిన భారంగా మారిన విద్యుత్ బిల్లులు సమయానికి చెల్లించకపోతే ఎక్కడ విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తారేమోనని అప్పులు చేసి మరీ చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది.

ఆదాయ వనరుల పెంపునకు కృషి

జడ్‌పి సిఇఒ వీర్ల జ్యోతిబసు



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

జిల్లా పరిషత్ ఆదాయ వనరుల పెంపునకు, జడ్‌పి ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) వీర్ల జ్యోతిబసు తెలిపారు. సిబ్బందికి బదిలీలు, ప్రమోషన్లు పూర్తి పారదర్శకంగా జరిగాయని పేర్కొన్నారు. సమగ్ర రక్షిత నీటి పథకాల నిర్వహణ, అభివృద్ధికి ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ పరిపాలనకు సంబంధించి పలు విషయాలను ఆయన 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.



ప్రశ్న: జిల్లా పరిషత్ వార్షిక ఆదాయం ఎంత? ఆదాయ పెంపుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: స్టాంప్‌డ్యూటీ ఫీజుల్లో వాటా, జనాభా ప్రతిపదికన కేంద్ర నిధులు రూ.20 కోట్లు వస్తాయి. ఆర్థిక సంఘం నిధుల్లో జడ్పీ వాటా 15 శాతం వస్తుంది. 2022-23 సంవత్సరానికి సంబంధించి రూ.11 కోట్లు నిధులు వచ్చాయి. జడ్పీ స్థలాల్లో కాంప్లెక్స్‌లు నిర్మించడం, పెట్రోలు బంకులకు ప్రయివేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడం ద్వారా ఆదాయ పెంచుకోవడానికి కృషి జరుగుతోంది.

ప్రశ్న: పెట్రోలు బంకులకు స్థలాల కేటాయింపులో జాప్యం ఎందుకు జరుగుతోంది?

జవాబు: ఉమ్మడి జిల్లాలో జడ్పీ స్థలాల్లో మొత్తం 15 ప్రాంతాల్లో పెట్రోలు బంకులు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు వచ్చాయి. నిబంధన ప్రకారం జడ్పీ స్థలాలను మూడు సంవత్సరాల కాలపరిమితికి మాత్రమే లీజుకు ఇవ్వడానికి వీలవుతుంది. కనీసం 21 సంవత్సరాలు భూములను లీజులకు ఇస్తేనే (మిగతా 6లో)

మల్లవల్లి రైతులకు అండగా ఉంటా

జనసేన అధినేత పవన్‌కల్యాణ్



పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న అభిమానులు

ప్రజాశక్తి-గన్నవరం

మల్లవల్లి పారిశ్రామికవాడకు భూములిచ్చిన రైతులకు తాను అండగా ఉంటానని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ భరోసా ఇచ్చారు. కష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గ పరిధిలోని బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో భూములు కోల్పోయి పరిహారం అందని రైతులతో పవన్‌కల్యాణ్ ఆదివారం ముఖాముఖి నిర్వహించారు. తొలుత బాపులపాడు మండలం ప్రారంభం నుంచి మల్లవల్లి వరకు వేలాది మంది బైక్ ర్యాలీతో పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాన్ మాట్లాడుతూ వారాహి యాత్రలో భాగంగా రైతులు ఏలూరు వచ్చి తనకు సమస్యలు చెప్పారని, అందుకే రైతులతో నేరుగా మాట్లాడేందుకు వచ్చానని చెప్పారు. ఒకరికి వెన్నెముక విరిగిందని, మరొకరికి కాలు విరిగిందని ఇలా రైతులు తమ బాధలు చెబుతుంటే బాధ కలిగిందన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మూడు తరాలుగా భూములు సాగు చేస్తున్న రైతులను బయటకు పంపి పారిశ్రామికవాడ పేరుతో అన్యాయం చేయడం బాధాకరమన్నారు. నిజాం నవాబులు రైతులు భూములు దానం చేశారని తెలిపారు. 1640 ఎకరాలు ప్రభుత్వం తీసుకుని, కొంతమందికి మాత్రమే పరిహారం ఇచ్చిందని తెలిపారు. స్థానికులు కాదని చూపించి పరిహారం ఇవ్వకపోవడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎవరో చెప్పారని రెవెన్యూ రికార్డులు మారిస్తే తరువాత ఆ అధికారులే ఇబ్బందులు పడతారన్నారు. ఎమ్మెల్యేలు ఎలా చెబితే అలా అధికారులు, పోలీసులు వ్యవహరించడం మానుకోవాలన్నారు. కొంతమంది అధికారులు విచక్షణ కోల్పోయి రైతులు, ప్రతిపక్ష పార్టీల మీద దాడులు చేయడం సహేతుకం కాదన్నారు. బాధిత రైతులకు నష్టపరిహారం వచ్చే వరకు జనసేన పార్టీ వారికి అండగా నిలుస్తుందని, రైతులు ధైర్యంతో ముందుకు నడవాలని అన్నారు. 2016లో టిడిపి ఈ భూసేకరణ కార్యక్రమం చేపట్టిందని, ఇప్పుడు రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్, జిల్లా నాయకులు బండ్రెడ్డి రామకృష్ణ, చలమలశెట్టి రమేష్, చిమట రవివర్మ, మరీదు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై హింసను సహించం

'హింసపై మహిళల పోరుయాత్ర'లో ఐద్వా నేతలు



ఉయ్యూరు సెంటర్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్, ఉయ్యూరు

మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న హింసను సహించేదిలేదని, ప్రభుత్వాలు హింసను అరికట్టే వరకూ పోరు కొనసాగించాలని ఐద్వా నేతలు పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా నుంచి ప్రారంభమైన 'హింసపై మహిళల పోరుయాత్ర' కృష్ణాజిల్లాలో రెండో రోజు ఆదివారం మచిలీపట్నం నారాయణపురంలో ప్రారంభమై ఉయ్యూరు మీదుగా యనమలకుదురు సెంటర్ వరకు సాగింది. యాత్రకు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలుచోట్ల జరిగిన సభల్లో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, ఉపాధ్యక్షులు పి.పూర్ణ మాట్లాడుతూ హింస లేని సమాజం కోసం మహిళలు నడుం బిగించాలన్నారు. రాష్ట్రంలో ఇటీవల నేరాలు విపరీతంగా పెరిగాయన్నారు. కష్ణానది తీరంలో యువ జంటపై దాడి, గుంటూరులో డెంటల్ విద్యార్థి హత్య, రమ్య హత్య, విశాఖలో వరలక్ష్మి హత్య సంచలనం కలిగించాయన్నారు. 2020 కంటే 2021లో మహిళలపై నేరాలు 25 శాతం పెరిగాయని తెలిపారు. నిర్భయ, దిశ ప్రచారానికి పరిమితమయ్యాయన్నారు. మద్యం, మత్తు మందులు ప్రధానంగా నేరాలు పెరగడానికి కారణమని, వాటిని అరికట్టే చర్యలు ప్రభుత్వం తీసుకోకపోవడం శోచనీయమన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అధ్యయనం చేసి కమిటీ వేయాలని, మహిళలకు, చిన్నారులకు రక్షణ కల్పించే చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిందితులను (మిగతా 6లో)

రేపు విజయవాడలో 'హింసపై మహిళల పోరు యాత్ర' ముగింపు సభ

- హాజరుకానున్న బృందాకరత్, పుణ్యవతి



బృందాకరత్



పుణ్యవతి

ప్రజాశక్తి-విజయవాడ: మహిళలపై హింసకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన పోరుయాత్ర ముగింపు సందర్భంగా ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటలకు విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి ఒక ప్రకటనలో మహిళాలోకానికి విజ్ఞప్తి చేశారు. ఈ సభలో ఐద్వా జాతీయ నాయకురాలు బృందాకరత్, కోశాధికారి ఎస్.పుణ్యవతి పాల్గొంటారని ఆమె తెలిపారు. జూలై 28న విశాఖ జిల్లా నుండి ప్రారంభమైన 'హింసపై మహిళల పోరు యాత్ర' సోమవారం విజయవాడ చేరుకుని నగరంలో ప్రచారం నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం 8న జరిగే బహిరంగ సభలో యాత్ర ముగుస్తుందని తెలిపారు.

ఆలయ బస్సులు తనిఖీ


బస్సుల టిక్కెట్లు తనిఖీ చేస్తున్న ఇఓ భ్రమరాంబ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రిపైకి భక్తులను చేరవేసే దేవాలయ బస్సులను ఆలయ కార్య నిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ కొండపైన ఓం టర్నింగ్ వద్ద ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. బస్సు కండక్టర్ల వద్ద సొమ్ము, మెషిన్ రికార్డు ప్రకారం ఉండవలసిన సొమ్ముతో సరిచూశారు. తనిఖీ చేసిన బస్సుల్లో ఎటువంటి వ్యత్యాసములు లేకుండా సొమ్ము సరిపోయినట్లు గుర్తించారు. ఆదివారం సందర్భంగా అమ్మవారి దర్శనార్ధం విశేషంగా భక్తులు విచ్చేశారు. భక్తుల రద్దీ దష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇఒ భ్రమరాంబ ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం మరియు ఇతర సేవల యందు భక్తులు విశేషంగా పాల్గొని, శ్రీ అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు.

చంద్రబాబుపై ప్రకటనలు సరికాదు


మాట్లాడుతున్న టిడిపి నాయకులు బుద్ధా వెంకన్న

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలు చేసిన పోలీసులు సంఘం వైసిపి పోలీస్ అధికారుల సంఘంగా మారి పోయిందని తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న ఘాటుగా విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుంగనూరులో చంద్రబాబుపై దాడి చేసిన వైసిపి నాయకులు కొత్త పల్లవి ప్రారంభించారని, పోలీసులు అడ్డం పెట్టుకొని టిడిపి నాయకులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. మంత్రి పెద్దిరెడ్డి, డిఐజి అమ్మిరెడ్డి, ఎస్పి రిషాంత్ రెడ్డి కలిసి చంద్రబాబును అడుగు అడుగునా అడ్డుకున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వం వల్ల ఒక దళిత సిఐ ఆత్మహత్య చేసుకుంటే పోలీస్ అధికారుల సంఘం నాయకులు ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు.


గడప గడపకు ప్రభుత్వంలో సామినేని ఉదయభాను

నాలుగేళ్లుగా రాష్ట్రంలో సుపరిపాలన:సామినేని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందుతుందని రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని 1వ సచివాలయం 2వ వార్డ్, పెద్దాయన వీధి నందు ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నాలుగేళ్లుగా సంక్షేమ పాలన అందిస్తూ మంచి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. గత ప్రభుత్వాల మాదిరిగా ఒక వర్గానికి కొమ్ము కాయకుండా సంక్షేమ ఫలాలను అన్ని వర్గాలకు అందించి వారి ఉన్నతికి తోడ్పాటునందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, కౌన్సిలర్ కొలగాని రాము, కో ఆప్షన్ ఖాదర్ బాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి, స్థానిక నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్స్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి : సిపిఎం


ప్రశాంతి కుమారి తల్లిని పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు బోయి సత్యబాబు తదితరులు

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్ ఊర్మిళా సుబ్బారావునగర్‌కు చెందిన దివ్యాంగురాలు ఇరువూరి ప్రశాంతి కుమారి మృతికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. భవానీపురం ఊర్మిళానగర్‌లో నివాసం వుంటున్న దివ్యాంగురాలు ఇ.ప్రశాంతి కుమారి ఈనెల 5వ తేదీ ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. ఈ నేపధ్యంలో ఆదివారం సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు సంబంధిత కుటుంబ సభ్యులైన వారి తల్లి వెంకట నరసమ్మను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రశాంతి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. 20 ఏళ్ల నుండి పెన్షన్ పొందుతున్న నా కుమార్తె పోలియో బాధితురాలని, వికలాంగుల పింఛను రాజకీయ ఒత్తిళ్ళ కారణాలతో గత ఏడాది తొలగించారని తెలిపింది. భ్రమరాంబపురం నుండి ప్రభుత్వం మా ఇల్లు తొలగించి ఊర్మిళానగర్‌లో 75 గజాల్లో ఇళ్ల స్థలం ఇచ్చారని ఆమె చెప్పింది. నా భర్త వెంకటేశ్వర రెడ్డి రోడ్డు ప్రమాదంలో రెండు సంవత్సరాల క్రితం మరణించారని, నా కుమార్తె పెన్షన్ రద్దుతో పాటు, నా పెన్షన్ కూడా మంజూరు కాలేదని ఆమె వాపోయింది. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్ కార్మికురాలుగా పనిచేస్తున్నట్లు తెలిపింది. వైసిపి ప్రభుత్వం నా కుమార్తె పెన్షన్ తొలగించిందని తెలిపింది. పెన్షన్ పునరుద్ధరించ మని ప్రభుత్వ అధికారులకు, కలెక్టర్, ముఖ్యమంత్రికి, నా కుమార్తె ఫిర్యాదు ఇచ్చినా స్పందన లేదని, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకష్ణకి, స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ మధుసూదన్ రెడ్డికి పలుమార్లు మొరపెట్టుకున్నా ఫలితం లభించలేదని తెలిపింది.

ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకంలో ఉరితాళ్ల బిగింపు రాష్ట్ర ప్రభుత్వం యొక్క మోసపూరిత విధానాలకు ప్రశాంతి బలైపోయిందని తెలిపారు. రాష్ట్రంలో నగరంలో వేలాది మంది పింఛన్లు అన్యాయంగా రద్దుచేసి అనేకమంది మనోవేదంతో మరణాలకు ఈ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రశాంతి కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నిలుపుదల చేసిన పేదల పెన్షన్లు వెంటనే పునరుద్ధరించాలని లేనియెడల ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర్ కమిటీ సభ్యులు జి వెంకట్రావు, నాయకులు యండి.మస్తాన్ ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్ కపట ప్రేమ బయటపడింది : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే తన సామాజిక వర్గానికి 811 నామినేటెడ్ పదవులు కట్టబెట్టారని, అదేమంటే సభల్లో నాబీసీలు, నా ఎస్సీలు అని వారి పట్ల కపట ప్రేమ చూపించటం తప్పించి వారికి చేసిందేమీ లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటలో తీవ్రంగా విమర్శించారు. నేడు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి కూడా తన సామాజిక వర్గ నాయకునికి భూమనకి కట్టబెట్టారని తెలిపారు. ఓట్లు వేసేందుకే మాత్రమే బీసీలు, ఎస్సీలన వాడుకోవటమే జగన్ మోహన్ రెడ్డికి పని అన్నారు. బిసిలు నా ఎస్సీలు అని బహిరంగ సభల్లో కురుపించే ప్రేమ తిరుమల చైర్మన్ పదవి కట్టబెట్టేపుడు గుర్తులేదా? అని ప్రశ్నించారు. బీసీల మీద జగన్ మోహన్ రెడ్డి కపట ప్రేమ బయటపడిందనొ పేర్కొన్నారు. వైసిపిలో జగన్ మోహన్ రెడ్డి కోసం దిగజారి రాజకీయాలు, రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్న బీసీ నాయకులు కళ్ళు తెరవాలని కోరారు.

మునేరు ప్రాజెక్టుకు మరమ్మతులు చేయాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

ప్రజాశక్తి - వత్సవాయి: వరదలకు కొట్టుకుపోయిన మున్నేరు ప్రాజెక్టును వెంటనే రిపేరు చేసి రైతన్నను ఆదుకోవాలని టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ, ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య డిమాండ్ చేశారు. నిలిచిపోయిన పోలంపల్లి రాజీవ్ మునేరి డ్యామ్‌ను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పోలంపల్లి గ్రామ పరిధిలో ఉన్న రాజీవ్ మునేరి డ్యామ్‌ను, కమ్యూనిస్టు పార్టీల నాయకులు, రైతు సంఘాల నేతలు, తెదేపా నేతలతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మునేరుకు వచ్చిన వరద ఉధతికి పాత ఆనకట్టకు పలుచోట్ల గండ్లు పడ్డాయి. సుమారు 120 మీటర్ల మేర పాత ఆనకట్ట కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. గతంలో 2012లో ఏర్పడిన గండిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, చుండూరు సుబ్బారావు, చింతల సీతారామయ్య, జొన్నలగడ్డ రాధాకష్ణమూర్తి, వేగినేటి గోపాలకష్ణ, గడ్డం హుస్సేన్ (ఏసుబాబు), ఉయ్యూరి అప్పారావు, చిట్టూరి సుభాష్, కర్ల వెంకటనారాయణ, పొన్నం నరసింహారావు,గజ్జి కష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సభ్యుల తీరు హేయం : టిడిపి


మండల పరిషత్ సర్వసభ్య సమావేశం దృశ్యం

ప్రజాశక్తి - కంచికచర్ల : వైసిపి ప్రభుత్వంలో ఎంపిపి పదవిని కొనుక్కుని, ప్రజా సమస్యల పట్ల అవగాహన లేని ఎంపిపి మలక్ బషీర్, టిడిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిల పట్ల హేళనగా మాట్లాడటం రాజకీయ దిగజారుడు తానానికి నిదర్శనమని పలువురు టిడిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు విమర్శించారు. శుక్రవారం కంచికచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో టిడిపి ఎంపిటిసి, ఇతర ప్రతిపక్ష సభ్యులు ప్రజా సమస్యలను పాలక పక్షం పట్టించుకోవటం లేదని ఎత్తిచూపుతుండగా తట్టుకోలేని ఎంపిపి మలక్ బషీర్, టిడిపి సర్పంచ్‌లు దరిద్రులని, చేతకాని వాళ్ళని, గ్రామాల్లో అభివద్ధి ని అడ్డుకుంటున్నారని తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి సర్పంచ్ లు మన్నే సాత్విక, షేక్ ఇబ్రహీం, తుల్లిమల్లి రాజ్ కుమార్, కొంగర మురళి, షేక్ షబ్బీర్, ఎంపిటిసి లు కోగంటి బాబు, వెంపరాల వెంకటేశ్వరరావు తదితరులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి బషీర్ టిడిపి సర్పంచ్ లు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిన్నర క్రితం జరిగిన మండల పరిషత్ ఎన్నికలకు ముందు మలక్ బషీర్ రాజకీయాల్లో ఎలాంటి అనుభవం, అవగాహన లేకుండా యాదచ్ఛికంగా ఎంపిపి అయ్యాడన్నారు. పెండ్యాల గ్రామంలో ఎంపిపి మండల పరిషత్ నిధులు 13 లక్షల రూపాయల ఎలాంటి పనులు చేయకుండా నిధులు డ్రా చేసిన విషయం ప్రజలకు తెలుసన్నారు.

చట్ట వ్యతిరేక పనులు సహించం : సిఐ

ప్రజాశక్తి - మైలవరం : చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని సిఐ మోహన్ రెడ్డి హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం వివిధ కేసుల్లో నిందితులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరసు నేరాలకు పాల్పడే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు .గంజాయి. సేవించే వారికి సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని తద్వారా సమాజంలో మంచి వారిగా గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరిప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయానికి పలువురు దాతలు విరాళాలు అందజేశారు. ఈ నేపథ్యంలో ఆలయంలో ప్రతిరోజూ జరిగే నిత్యాన్నదానానికి భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణకు చెందిన జూపల్లి రమేష్, కుటుంబ సభ్యులు రూ.3 లక్షలు, సత్తుపల్లికి చెందిన చింతలపాటి సత్యనారాయణ కుటుంబ సభ్యులు అమ్మవారి అలంకరణ నిమిత్తం 15.9 గ్రాముల బరువు కలిగిన బంగారు కాసులపేరును ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబని ఆదివారం కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు.

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి మండలంలోని కొనకంచి గ్రామానికి చెందిన వెంకటనారాయణ, 10,116/ రూపాయల విరాళాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి డిప్యూటీ కలెక్టర్ కె. రమేష్ నాయుడు, ఆలయ చైర్మన్ చెన్న కేశవరావుకు ఆదివారం అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.


వెంకట్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

హోంగార్డ్ వెంకట్‌కు సిపిఎం నివాళి

ప్రజాశక్తి- నందిగామ : గుండెపోటుతో మతి చెందిన చందర్లపాడు పోలీస్‌స్టేషన్ హోంగార్డు వెంకట్ భౌతిక కాయానికి సిపిఎం నాయకులు ఆదివారం నివాళులర్పించారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు సైదులు మాట్లాడుతూ హోంగార్డు వెంకట్ నీతి నిజాయితీకి నిలువుటద్దం అని పేర్కొన్నారు. సిపిఎం సానుభూతిపరుడుగా ఉండేవారన్నారు. వెంకట్ తన సొంత గ్రామం మునగాల – తాడువాయి పరిధిలో ప్రజానాట్యమండలి కళాకారుడుగా పనిచేసి తెలంగాణ ప్రాంతంలో అణగారిన ప్రజలను చైతన్యవంతం చేశారని గుర్తు చేశారు. వెంకట్‌కు నివాళులర్పించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి కటార్పు గోపాల్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, గోపి నాయక్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెంకట్ అంతిమయాత్రలో నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ వెంకట్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.



టిడ్కో ఇళ్ళ వద్ద ధర్నా చేస్తున్న టీడీపీ నాయకులు

టిడ్కో ఇళ్లు పేదలకు ఇవ్వాలని టిడిపి ధర్నా

ప్రజాశక్తి-ఉయ్యూరు : టిడ్కో ఇళ్లు నిర్మాణం పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగిస్తే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఆకీర్తి దక్కుతుందన్న అక్కసుతో నిర్మాణం పూర్తి చేయకుండా వైసీపీ ప్రభు త్వం జాప్యం చేస్తుందని టీడీపీ పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బోడె ప్రసాద్ ఆ రోపించారు. ఉయ్యూరులో టీడీపీ అధికారంలో ఉండగా పేదల కొరకు నిర్మించిన టి డ్కో ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బోడె ప్రసా ద్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం నుండి జెమినీస్కూల్ సమీపాన ఉన్న టిడ్కో ఇళ్ల వరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బోడెప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉండగా టిడ్కో ఇళ్ల నిర్మాణం ప్రారంభించి 75 శాతం వరకు నిర్మాణం చేసినప్ప టికి వైసీపీ అధి కారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు పూర్తిచేసి అప్పగించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో చేస్తున్న పనులకాంట్రాక్టు లు నితిన్ సాయి పేరుమీద జరుగుతున్నాయని, ఈ పేరు ఎవరిది, ఎమ్మెల్యే సారథికి చెందిన వారిది కాదా అని ప్రశ్నించారు. పేదలకు ఇళ్ల స్థలాలు పేరిట జగనన్న కాలనీ లకొరకని ఊరికి దూరంగా ఎక్కువ ధరకు కొని కోట్ల రూపాయలు అవినీతికి ఎమ్మెల్యే పాల్పడ్డారని ఆరోపించారు. కౌన్సిలర్లు పం(డ్రాజు సుధారాణి, పరిమిసలేమి సంతోషి, పలియాల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ జరీనాబేగం, నజీర్, పార్టీ నాయకులు జంపాన గుర్నాధరావు, ఖుద్దూస్, జయదేవ్, రఫీ, చిరంజీవి పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వ కృషి మరువలేనిది

● ఎస్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దెల



సభలో మాట్లాడుతున్న మద్దెల రామకృష్ణ

ప్రజాశక్తి-గుడివాడ : గిరిజన జాతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, వీరందరి ఆర్థిక బలోపేతానికి సహకారం అందించేలా కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల నుండి రుణాలను సైతం అందించి వారి జీవితాలను మెరుగుపరిచేలా ముఖ్యమంత్రి జగనన్న పరిపాలన అందిస్తున్నారని ఎస్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దెల రామకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక బంటుమిల్లిరోడ్డులోని వంకాదారు కల్యాణమండపంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ గుడివాడ శాఖ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్దెల రామకృష్ణ మాట్లాడుతూ గిరిజన జాతిబిడ్డలు ఉన్నత చదువులు చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలను అందిస్తుందన్నారు. వాటన్నిటిని అందిపుచ్చుకొని రానున్న తరాలు విద్యావంతులుగా ఎదిగి రాష్ట్రంలో మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అధ్యక్షులు మట్టా జాన్‌విక్టర్, వైసీపీ సీనియర్ నాయకులు గద్దె రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, గుడివాడ శాఖ అధ్యక్షులు శీలం దానయ్య, ప్రధాన కార్యదర్శి శీలం రాంబాబు, నాయకులు ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కుట్రలను తిప్పికొడదాం : సిపిఎం



ప్రజాశక్తి-చల్లపల్లి : గతంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో రావడానికి రామ జన్మభూమిని తెరపైకి తెచ్చిందని, తర్వాత ఆర్టికల్ 370ని రద్దుచేసి జమ్మూ కాశ్మీర్లో మత విద్వేషాలు లేపి అధికారంలోకి వచ్చిందని సిపిఎం జిల్లా నాయకులు వాకా రామచంద్ర రావు లు తెలిపారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో ఆదివారం మండల సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ సివిల్ కోడ్ పై స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సామాజిక మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యా యని ఆరోపించారు. ప్రస్తుతం హిందూ ముస్లిం, క్రైస్తవుల మధ్య మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా యూనియన్ సివిల్ కోడ్ ని తీసుకురావాలని చూస్తుందని తెలిపారు. ఈ విధంగా ఎన్నికల ఎజెండాగా ముందుకు వచ్చి అధికారంలోకి రావాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఇలాంటి కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. సిఐటియు మండల అధ్యక్షులు సిహెచ్.గంగాభవాని అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా సీనియర్ సిపిఎం జిల్లా పార్టీ నాయకులు శీలం నారాయణ, వాకా రామచం ద్రరావు, ఎండి షరీఫ్, హమీద్, మండల కార్యదర్శి ఎండి కరిముల్లా పాల్గొన్నారు.

అరాచకాలు సృష్టించేందుకు చంద్రబాబు ప్రయత్నం : ఎంఎల్ఎ



అవనిగడ్డలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్ బాబు



చల్లపల్లిలో ఆందోళన చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా సాగిస్తున్న సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు చంద్రబాబు నాయుడు అల్లర్లు సృష్టిస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల వాతావరణం సమీపిస్తుండటంతో ప్రభుత్వ పరిపాలన గురించి మాట్లాడలేక ముఖ్యమంత్రిని విమర్శించే దానికి అవకాశం లేక ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెంచడం కోసం ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు శాంతి భద్రతల సమస్యను సృష్టించేందుకు టిడిపి జాతి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ప్రతి పేద కుటుంబానికి బటన్ నొక్కి కార్యక్రమం ద్వారా సంక్షేమాన్ని అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన రాక్షస పాలన అంటూ ప్రచారం చేస్తున్నారని, రాష్ట్రంలో రామరాజ్యం నడుస్తుందని విషయం ప్రజలందరికీ తెలుసు అన్నారు. గతంలో లాగా ప్రభుత్వ సొమ్మును పాలకులు జేబులో నింపుకుంటే జగన్మోహన్ రెడ్డి ప్రజలకు పంచుతున్నారని విద్యారంగం ఉపాధి రంగాలకు చేయూతనిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని కొనియాడారు. ఇటువంటి ప్రభుత్వాన్ని దించాలనే సంకల్పంతో చంద్రబాబు నాయుడు కార్యకర్తలను రెచ్చగొడుతున్నాడని ఇటీవల జరిగిన పుంగనూరు సంఘటన దీనికి ఉదాహరణగా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, సర్పంచ్ గో గోరుముచ్చు ఉమా, పార్టీ నియో జకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, గ్రామ మాజీ ఉపసర్పంచ్ గాజుల జయ గోపాల్, లంకమ్మ అమ్మవారి టెంపుల్ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు, వైసిపి నాయకులు చింతలపూడి బాలు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ది ద్ద కిరణ్, మాజీ సర్పంచ్ సైకం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

ప్రజాశక్తి-కోడూరు : టిడిపి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని కోడూరు మండల వైసీపీ నాయకులు హితవు పలికారు. పుంగనూరు ఘటనపై కోడూరు వైసీపీ కార్యాలయం వద్ద ఆదివారం వైసీపీ మండల అధ్యక్షులు పరిసే మాధవరావు, జెడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, రైతు విభాగ కార్యదర్శి కొండవీటి వెంకట నారాయణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకే చంద్రబాబు ఎక్కడకు వెళ్ళినా రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారన్నారు. పోలీస్ వారిపై రాళ్ల విసరటం వారి వాహనాలు తగలబెట్టడం సరికాదన్నారు. రానున్న ఎన్నికలలో ఓటమి భయంతో చంద్రబాబు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో మరల వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కడవకొల్లు శ్రీనివాసరావు, ముద్దినేని చంద్రరావు, వెన్నా ప్రసాద్, తిమ్మన వెంకట నాంచారయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రాజెక్టుల సందర్శన పేరుతో చంద్రబాబు ప్రతి సభలో హింసను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని వైసిపి జిల్లా నాయకులు ఎంపిటిసి సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరు ఉమా అన్నారు. పుంగనూరు ఘటనకు నిరసనగా చల్లపల్లి ప్రధాన కూడలిలో వైసిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అడ్డు అదుపు లేకుండా మాట్లాడి టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి గొడవలు, ఘర్షణలు, గలాటాలు, అల్లర్లు రేపి విధ్వంసం సృష్టించాలన్నదే చంద్రబాబు మాస్టర్ ప్లాన్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పై కొన్ని రోజులుగా చంద్రబాబు సంస్కారహీనంగా బజారు మనిషిగా మాట్లాడుతూనే ఉన్నాడన్నారు. కార్యక్రమంలో ఏపీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ దిల్షాద్ నజరానా, చల్లపల్లి, లక్ష్మీపురం,కొత్త మాజేరు,పిఎసిఎస్ ఛైర్మన్లు పాగోలు నాగ సీతా రామారావు (ఫణి), శీరం వెంకట సత్యనారాయణ (నాని), అరజా శివశంకర్, ఏఎంసీ డైరెక్టర్ మోతుకూరి ఏడుకొండలు, వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు బొందలపాటి లక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల జగదీష్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం



అధికారులు పట్టుకున్న బియ్యం

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం, రంగన్న గూడెం రైస్ మిల్ కేంద్రంగా అక్రమ రేషన్ బియ్యం దందా సాగుతుంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిటి శనివారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో రంగన్నగూడెంలో రైస్ మిల్ లో ఉన్న రేషన్ బియ్యాన్ని గుర్తించారు. 55 క్వింటాలను స్వాధీనం చేసుకున్నారు. తరలిస్తున్నటువంటి వ్యక్తి పసుపులేటి శ్రీనివాస్ పై కేసు నమోదు చేశారు. ఈ బియ్యాన్ని స్థానిక డీలర్ కు అప్పగిస్తున్నట్లు తెలిపారు.

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి-కోడూరు : వివాహిత అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కోడూరు మండలం పిట్టలంక గ్రామపంచాయతీ పరిధిలోని బడేవారిపాలెం గ్రామానికి చెందిన మారు బోయిన భాగ్యరామ్ భార్య సునీత ఈనెల 1వ తేదీ నుంచి కనిపించడం లేదని సునీత తల్లి దావు రాఘవమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోడూరు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. రాఘవమ్మ ఒకటో తారీకు తన కుమార్తె సునీతకు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఇంటి వద్దకు వెళ్లి విచారించగా భార్యాభర్తలిద్దరూ గొడవపడ్డారని అప్పటినుంచి తన కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు.

కొండలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకునేందుకు ఆలయ కార్య నిర్వహణ అధికారి ధర్మ కర్తల మండలి చైర్మన్ శేషం గోపి, ఏర్పాట్లు పరిశీలించారు.

కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని మోదుమూడి గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర మినిస్ట్రీ ఆఫ్ ఎల్ ష ద్దాయి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. 120 మంది కంటి సమస్యలతో బాధపడుతున్న వారి కి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ కె ఎస్ రాజు బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మందికి ఉచితంగా మందులు అందజేయగా పదిమందికి కంటి శుక్లాల ఆపరేషన్ చేయుటకు ఎంపిక చేసినట్లు డాక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ ష ద్దా . యి సంస్థ అధ్యక్షులు రాజేష్ కుమార్, సర్పంచ్ బచ్చు బేబీ, వినాయక రైతు సేవ సంఘం అధ్యక్షులు వచ్చు వెంకటనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపితోనే మహిళా సంక్షేమం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : బందరు మండలం కర్గ్రహారంలో మహాశక్తి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పలగాని దుర్గా, నారగాని వాణి, లతీఫున్నీశా, శ్రీదేవి, ముంతాజ్, మొదుగుమూడి పద్మా, రాధ లు తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహాశక్తి ద్వారా మహిళలకు వివిధ పథకాలను అమలుచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కుంచే నాని, క్లస్టర్ ఇంచార్జ్ తలారి సోమశేఖర్ ,యూనిట్ ఇంచార్జ్ బత్తిన నాగరాజు, యూనిట్ ఇన్చార్జ్ కుంభం రామస్వామి, కాగిత శేషు, వన్యం సునీల్ అలియా పాల్గొన్నారు.


రూ.2 కోట్లతో రహదారి నిర్మాణం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జాతీయ రహదారికి గ్రామీణ ప్రాంతాలను అనుసంధానం చేసే ప్రక్రియలో భాగంగా మండలంలోని పోచంపల్లి గ్రామంలోని పరసబాట డొంక నుంచి 65 నెంబర్ జాతీయ రహదారి వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణానికి ఆదివారం ప్రభుత్వ విప్ స్థానిక సంస్థలు ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తున్నామని దానిలో భాగంగా అన్ని గ్రామాల నుంచి జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నూతన రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అందుకోసం పోచంపల్లి నుంచి 65వ నెంబర్ హైవే వరకు మూడు కోట్ల రూపాయల డిఎంఎఫ్ నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ లక్ష్మీ నాగిరెడ్డి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న సామినేని ఉదయభాను

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలం లోని పోచంపల్లి, గౌరవరం గ్రామాల సొసైటీ అధ్యక్షులుగా పేడవల్లి పరమేశ్వర రావు, అన్నా బత్తుల శ్రీనివాస్‌లను రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసన సభ్యులు సామినేని ఉదయ భాను నియమించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో భాగంగా పెడవల్లి పరమేశ్వర రావు, అన్నాబత్తుల శ్రీనివాస్ లను ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రైతు సంక్షేమానికి సొసైటీలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, విత్తనం మొదలు విక్రయం వరకు రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన పరమేశ్వర రావు, అన్నా బత్తుల శ్రీనివాస్‌లను సొసైటీ అభివద్ధికి కషి చేయాలని కోరారు. అనంతరం గౌరవరం గ్రామంలోని పొదుపు సంఘాలకు 73 లక్షల రూపాయల రుణాన్ని, రైతన్నలకు 26 లక్షల 34 వేల రూపాయల రుణాన్ని, రైతుల దీర్ఘకాలిక రుణాల కోసం 45 లక్షల రూపాయలు మొత్తంగా 1 కోటి 44 లక్షల రూపాయల రుణాలను చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పోచంపల్లి గ్రామ సర్పంచ్ బూతుకూరి లక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ బూతుకూరి మల్లేశ్వరరావు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న సామినేని ఉదయభాను

గంగపుత్రుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - నందిగామ : గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం కషి చేస్తుందని ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నందిగామ పట్టణంలోని డీవీఆర్ కాలనీ 17వ వార్డులో గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం మహిళలు గంగమ్మ తల్లి బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుగా మునేటి వద్దకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ డి.వి.ఆర్ కాలనీ 17వ వార్డుకు చెందిన గంగపుత్రులు ప్రతి ఏటా గంగమ్మ తల్లి బోనాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్స్ సాంబయ్య జడ్పీటిసి సభ్యులు గాదెల బాబు నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కమిటీ ఛైర్మన్ గుడివాడ సాంబశివరావు యాకూబ్ ఆలీ దుబాయ్ కరిముల్లా, పట్టా శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


గంగమ్మ తల్లి బోనాల వేడుకలో పాల్గొన్న ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్

నిరసనలు... శాంతి ర్యాలీలు...

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : మణిపూర్‌లో ఆదివాసీలు, క్రైస్తవుల మీద జరుగుచున్న మారణకాండను నిరసిస్తూ మొగల రాజపురం మత సామరస్య వేదిక ఆధ్వర్యంలో బందిలదొడ్డి సెంటర్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. సోమవారం విజయవాడలో అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో మణిపూర్‌లో శాంతిని కోరుతూ, బిజెపి ప్రభుత్వ దుర్మార్గాలను వ్యతిరేకిస్తూ సిపిఎం కార్యకర్తలు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ బిజెపి, మోడీ పాలనలో మతాల మధ్య, జాతుల మధ్య ఘర్షణలు చెలరేగుతున్నాయన్నారు. సహజ వనరులపై కార్పొరేట్ల పెత్తనం కోసం, రాజకీయంగా బిజెపి లబ్ధి పొందటానికే మణిపూర్‌లో ఘర్షణలు రెచ్చగొట్టారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు బి.రమణరావు, సిహెచ్.శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీరులపాడు : మణిపూర్‌లో, దేశ వ్యాప్తంగా క్రైస్తవులు, ముస్లింలు, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల మీద జరుగుతున్న మారణ కాండ, దౌర్జన్యాలు, స్త్రీలపై అత్యాచారాలకు నిరసనగా క్రైస్తవ ముస్లిం మైనారిటీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వీరులపాడు మండలం జుజ్జూరులో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రదర్శన జుజ్జూరులో మేరీ మాత విగ్రహం వద్ద నుండి స్థానిక పంచాయతీ ఆఫీసు వరకు జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు మండల కార్యదర్శి షేక్ లాల్ అహ్మద్, కౌలు రైతులు సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి, యాకోబు, సుందరయ్య, క్రైస్తవ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



రెడ్డిగూడెంలో...

విజయవాడ : కెవిపిఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాణిగారితోట గుంటూరు బాపనయ్య భవన్ వద్ద ఆదివారం కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మణిపూర్ అమానవీయ సంఘటనకు నైతిక బాధ్యత వహించి ఆ రాష్ట్ర సిఎం, దేశ ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని, శాంతి భద్రతలను కాపాడాలని కోరుతూ నిరసన కారులు చేసిన నినాదాలు హోరెత్తాయి. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గుండిమెడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ...మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పటానికి తక్షణమే రాజకీయపక్షాలన్నింటిని కలుపుకొని ఒక శాంతి కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆదివారం నాడు క్రైస్తవులు "శాంతి ర్యాలీ" నిర్వహించారు. మణిపూర్, భారత దేశంలో క్రైస్తవులు, మైనార్టీలు, దళితులు, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డిగూడెం ప్రధాన సెంటర్లో మానవహారం, మోకాళ్లపై ఉండి దేశంలో శాంతి కోసం ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ సంఘ గురువులు రెవ జి.విశ్వనాథ్, గూండ్రు ఏసు, పాస్టర్లు దానియేలు, ఎం.యేసేపు, ఆయా సంఘాల క్రైస్తవ విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అజిత్‌సింగ్‌నగర్‌లో...

నందిగామ : మణిపూర్‌లో దేశ వ్యాప్తంగా క్రైస్తవులు, ముస్లింలు, యస్ సి,యస్‌టీ, మైనారిటీల మీద జరుగుతున్న మారణ కాండ, దౌర్జన్యాలు, స్త్రీలపై అత్యాచారాలకు నిరసనగా క్రైస్తవ ముస్లిం మైనారిటీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యాన నందిగామలో శాంతి రాలీ ఈనెల 7వ తేదీన సోమవారము ఉదయం 9 గంటలకు భారత్ టాకీస్ సెంటర్ నుండి ప్రారంభం అవుతుందని క్రైస్తవ ముస్లిం మైనారిటీ సంఘాల ఐక్యవేదిక నందిగామ కన్వీనర్లు సూరాపల్లి జయరాజు, రేగండ్ల సోయన్ రాజా, బల్లా శ్రీనివాస రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదర్శన అనంతరం ఆర్‌డిఒకు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.



రాణిగారితోటలో...

సభ జయప్రదం కోరుతూ ప్రచారం

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : మహిళలపై హింసకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జూలై 28 నుంచి ఈ నెల 8 వరకూ జరుగుతున్న ఐద్వా పోరుయాత్రలో భాగంగా విజయవాడ జింఖానా గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఐద్వా సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కష్ణ హోటల్ సెంటర్, కండ్రికలో వాల్ పోస్టర్‌ను అంటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులైన జి.ఝాన్సీ, కె.సరోజ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకూ పెచ్చరిల్లిపోతున్నాయని, ఎక్కడ చూసినా మహిళలకు రక్షణ లేని పరిస్థితులేనని, నిర్భయ, దిశా చట్టాలు ఉన్నా అమలు అంతంత మాత్రమేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐద్వా పోరాడు తుందని, ఐద్వా ఆలిండియా నాయకులు బృందాకారత్ పాల్గొనే బహిరంగ సభలో మహిళలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో యస్.కె. ఆష, దేవీకుమారి, పాల్గొన్నారు.


పోస్టర్ అంటిస్తున్న ఐద్వా సెంట్రల్ సిటీ నాయకులు, మహిళలు

నేడు ధర్నాను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - నందిగామ : మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కట్టారపు గోపాల్ కోరారు. ఆదివారము నందిగామ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం వద్ద ఇంజనీరింగ్ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, అన్ని విభాగాల్లో పనిచేసే కార్మికులందరికీ పారిశుధ్యం ఇంజినీరింగ్ విభాగంలో కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు సమస్యల పరిష్కారం కోసం దశల వారీ పోరాటాల్లో భాగంగా నేడు ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కండెల శ్రీనివాసరావు, పత్తిపాటి రమేష్, రవి, ఎం.రవి, బ్రహ్మం, వెంకటరత్నం, దాసు, మెకాయేలు,పాల్గొన్నారు.


నందిగామ ఇంజనీరింగ్ విభాగం వద్ద నిరసన తెలియజేస్తున్న ఇంజనీరింగ్ విభాగం కార్మికులు

మహా ధర్నాను జయప్రదం చేయండి

సి ఐ టి యు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మోడీని గద్దె దించండి! దేశాన్ని కాపాడండి! అనే నినాదంతో దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ సంఘాలు తలపెట్టిన మహాధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ రెడ్డిగూడెం మండల కమిటీ సమావేశం కొడ్డపల్లి పర్మేశ్వర్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడుతూ ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడుకోవడానికి మహా ధర్నాలకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, అందులో భాగంగా విజయవాడ అలంకార్ సెంటర్‌లో మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు టి నాగరాజు, వి.వెంకట రామయ్య, కె.సుబ్బా రావు, జి.శ్రీనివాసరావు, టి.మరేశ్వర రావు, సిహెచ్.ప్రసాద్, ఎస్.నాగేశ్వర రావు, బి.శివ, సిఐటియు సీనియర్ నాయకులు యు.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన....

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచా యతీ పరిధిలో శివాల యం రోడ్డులో సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో మంజూరైన నిధులతో శివాలయం వద్ద ధ్వంసమై పల్లంగా ఉన్న రోడ్డు మెరక వేసి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. పనులు జరుతున్న తీరున గ్రామ ఉప సర్పంచ్, పట్టణ వైసిపి అద్యక్షుడు వేమా సురేష్ బాబు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.


రోడ్డు పనులు పరిశీలిస్తున్న దృశ్యం

టాపీ మేస్త్రీ మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు సీనియర్ టాపి మేస్త్రి ఉప్పుతోళ్ల వెంకట నరసయ్య(75) ఆదివారం ఉదయం మతి చెందారు. అనారోగ్యంతో మృతిచెందిన నరసయ్య మృతదేహానికి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, నందిగాం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రామస్వామి గౌరవ అధ్యక్షులు నివాళు లు అర్పించారు.


నర్సయ్యకు నివాళులర్పిస్తున్న అరుణ్ కుమార్

ప్రజల్ని చైతన్యపరచడంలో ప్రజానాట్యమండలి ముందంజ

- రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్





ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రజానాట్యమండలి కృష్ణాజిల్లా శిక్షణ శిబిరం ఉయ్యూరు నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా శిబిరంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి 50 మంది కళాకారులు రెండు రోజులు పాటు జరిగే ఈ శిక్షణ శిబిరంలో నాటికలు డాన్సులు నేర్చుకుంటారని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి అవలంబిస్తున్న మత రాజకీయాలను ప్రైవేటీకరణ తిప్పికొడుతూ అదేవిధంగా రాష్ట్రంలో పరిపాలనలో ఉన్న విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజల మీద మోపుతున్నటువంటి భారాలు చెత్త పన్నులు అధిక ధరలు వీటన్నిటిపై ఈ రెండు రోజులు జరిగే శిక్షణా శిబిరంలో కళాకారుల శిక్షణ పొందుతారన్నారు. రాష్ట్వవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో శిక్షణా శిబిరాలు జరుపుకొని రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరచడానికి సంఘటితపరచడానికి కళకళ కోసం కాదు ప్రజల కోసం ప్రగతి కోసం పని చేస్తున్న ప్రజానాట్యమండలి కృషి చేస్తుందన్నారు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో ఏర్పడిన ప్రజానాట్యమండలి నాటి నుండి నేటి వరకు వెన్నుదన్నుగా నిలిచి ప్రజల్ని చైతన్య పరచడంలో పోరాటాలు కదిలించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. కులం పేరుతో మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చులేపుతు న్నటువంటి నేటి పాలకుల దుర్మార్గాలను ఎండగడుతూ ప్రజలంతా ఐక్యమత్యంతో భిన్నత్వంలో ఏకత్వం కలిగినటువంటి భారతదేశంలో అందరూ స్వేచ్ఛగా జీవించేలా ప్రభుత్వాలు చూడాలన్నారు. మణిపూర్ లో దాడులు గురవుతున్న ప్రజలకు ప్రభుత్వం ధైర్య నివ్వాలని వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదే సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె కొండబాబు ఎస్కే కాసిం ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

అనంతరం ప్రజా గాయకుడు గద్దర్ ఆకస్మిక మతి దిగ్భ్రాంతి కలిగించిందని ఎస్ అనిల్ కుమార్, గాదే సుబ్బారెడ్డి ఎస్. కాసిం తమయ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

12న ధర్నాను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 12న చేపట్టనున్న 12గంటల ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఫ్యాప్టో కష్ణాజిల్లా శాఖ పిలుపు నిచ్చింది. ఫ్యాప్టో జిల్లా శాఖ సన్నాహక సమావేశం ఆదివారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయం లో జిల్లా చైర్మన్ బి.లంకేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం బి. లంకేష్ మాట్లాడుతూ పాఠశాల విద్యారంగ పరిరక్షణ కోసం మరియు పాత పెన్షన్ పునరుద్ధరణ కోరుతూ జరిగే ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా విజయవంతానికి ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ కషి చేయాల్సిందిగా తీర్మానించారు.ఈ సమావేశంలో ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ అశోక్ కుమార్ , కో చైర్మన్ బి.కనకారావు , యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరు సేవా భావం అలవర్చుకోవాలి

- ప్రముఖ వైద్యులు గోపాలం శివన్నారాయణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావం అలవర్చుకోవాలని ప్రముఖ వైద్యులు గోపాలం శివ న్నారాయణ స్పష్టం చేశారు. జి బి ఆర్ ఫౌండేషన్, ప్రజారోగ్య వేదిక,పెనుబోతు వెంకటేశ్వరావు స్మారక రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహణలో భాగంగా ఆదివారం స్థానిక జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలం శివన్నరాయణ మరియు ప్రముఖ వైద్యులు డిఆర్‌కె ప్రసాద్, పి.సురేష్ చంద్ర రెడ్డి, కుప్పా.రామశాస్త్రి,లు పాల్గొని బిపి,సుగర్,మూర్ఛ,పక్ష వాతం,వ్యాధులతో బాధపడుతున్న 170 మంది రోగులకు వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ క్యాంప్ కన్వీనర్ పి నాగయ్య,సహాయ కన్వీనర్ మాదాల వెంకటేశ్వరావు,లు పాల్గొన్నారు.

'ఆట్యాపాట్యా' జిల్లా బాలబాలికల జట్లు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : ఉమ్మడి కృష్ణా జిల్లాల జూనియర్ బాల బాలికల ఆట్యాపాట్యా జట్ల ఎంపిక కార్యక్రమం గన్నవరం మల్లికార్జున హైస్కూల్ క్రీడా ప్రాంగణం లో ఆదివారం పూర్తయింది. ఉమ్మడి కృష్ణా జిల్లా ఆట్యా పాట్యా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుండి బాల బాలికలు హాజరైనట్లు జిల్లా సమన్వయ కర్త, డి.నాగరాజు పత్రికలకు తెలిపారు. ఎంపికైన జట్లు ఈ నెల 19,20 తేదీలలో కర్నూల్ లో జరగబోయే, ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల అండర్ 17బాల బాలికల ఆట్యా పాట్యా ఛాంపియన్ షిప్ పోటీలలో ఉమ్మడి కష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తుందని నాగరాజు తెలిపారు, ఎంపికైన జట్ల వివరాలు, ఈలా వున్నాయి.



ఎంపికైన జిల్లా బాలబాలికల జట్టు

బాలుర విభాగంలో : ఏం. యస్వంత్, ఏం దిల్సన్, ఎస్. దినేష్ నాయక్, ఏ. హేమంత్, ఎస్.రాజేష్ నాయక్,ఏ. చైతన్య, వి. జాషువా, భారత్ కుమార్, ఏం. కిరణ్ కుమార్, ఎస్. రాజశేఖర్, ఏం పాలతేజ డి. ప్రేమాకుమార్, పి. తన్వీర్,

బాలికల విభాగంలో : జి. సుప్రియ, కే. శిరీష టీ. అనుశ్రీ, బి. నాగదుర్గ ఎన్. అక్ష్యయ, జి. భువనేశ్వరి ఎన్. తేజస్విని, బి. దీప్తిశ్రీ, జె. అఖిల, జి. సురేఖ, బి. దీక్షిత.లు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి కీ ఎంపిక అయ్యారని నాగరాజు తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమం లో వ్యాయమ విద్య ఉపాధ్యాయులు భవాని (ముదునూరు)పి. శ్రీనివాసరావు (అంథోనిస్ స్కూల్ అత్కూర్) టీ. స్వామి (ఫ్రాంక్ స్కూల్ బండారుగూడెం)టీ. వంశీ (మల్లికార్జున స్కూల్ గన్నవరం)తదితరులు హాజరైయ్యారు.

నేడు కలెక్టరేట్లో 'స్పందన' : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : కష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతా ధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన జరుగుతుందని, ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించవచ్చునని కలెక్టర్ తెలిపారు.

జాబ్ మేళాలో 102 మంది ఎంపిక

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్థానిక ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి యస్ శ్రీనివాసరావు తెలిపారు. జాబ్ మేళాలో 14 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారని చెప్పారు. మొత్తం 326 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా 102 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారన్నారు. 162 మంది తదుపరి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని తెలిపారు. ముఖ్యఅతిథిగా వైయస్ఆర్సీపీ యువజన విభాగం జోనల్ ఇన్చార్జి పేర్ని కష్ణమూర్తి (కిట్టు)పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జెవియార్, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ విక్టర్ బాబు, ది కష్ణా డిస్ట్రిక్ట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సెక్రెటరీ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, వైఎస్సార్సీపీ యువజన విభాగం జోనల్ ఇంఛార్జి పేర్ని కష్ణమూర్తి (కిట్టు), ఎంజిఎన్ఎఫ్ సుదర్శన్, అదనపు నైపుణ్యాభివద్ధి కార్యనిర్వాహకులు డివిసందీప్, జిల్లా నియామక కార్యనిర్వహకులు తుర్లపాటి మధు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కె దిలీప్, సంస్థ సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు, కళాశాల సిబ్బంది, ఇతర పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మోపిదేవి మండలం మేకనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మరణించిన పామర్తి ప్రసాద్ కుటుంబానికి అవనిగడ్డ కు చెందిన చైల్డ్ హుడ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రసాద్ తల్లి పామర్తి ఝాన్సీ కి రూ పదివేల రూపాయల సహాయం అందజేశారు. ఆ కుటుంబంలో ఎవరూ లేకపోవడంతో ప్రసాద్ భౌతికకాయానికి తల్లి పామర్తి ఝాన్సీ తల కొరివి పెట్టవలసి వచ్చింది ఆర్థికంగా దెబ్బతిన్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు సాయంగా ఈ సహాయం అందజేసినట్లు ఆ గ్రూప్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు, లీలా కష్ణ, అలపర్తి గోపాలకష్ణ, అన్నపరెడ్డి కష్ణ, కొనకళ్ళ రామ్మోహన్రావు, యాసం శోభన్ బాబు, ఉపాధ్యాయులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



వరి నారుకు డిమాండ్



ప్రజాశక్తి - మొవ్వ : గత నెలలో కురిసిన అధిక వర్షాలతో ఒకవైపు నాటు వేసిన పొలాలు, ఇంకోవైపు వరి నారుమడులు ముంపుకు గురై దెబ్బతినడంతో వరి నారుకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. ముంపుబారిన పడి పాడైపోయిన పొలాలలో మరల నాటు వేసుకోవడానికి నారు లభ్యత కొరవడింది.. దీనితో నాట్లు వేసుకొన్న రైతుల వద్ద మిగిలిన నారుమడులకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. ఖరీఫ్ వరిసాగును కొనసాగించేందుకు రైతులు వరినారు కోసం నానా అగచాట్లు పడుతున్నారు. అవసరాలను అవకాశంగా మలుచుకోవటంతో వరి నారు ధరలకు రెక్కలు వచ్చేశాయ్.తరలింపుకు అనువుగా రహదారులు, డొంక ప్రక్కన ఉన్న మడులలో సెంటు నారుమడి రెండు వేల రూపాయల పైగా ధర పలుకుతుండగా లోపల పొలాల్లోని మడులలో సెంటు పదిహేను వందల పైగా పలుకుతుంది. వ్యవసాయ శాఖ రాయితీ మీద 130 రోజుల లో పంట చేతికందే వరి వంగడాలను ఇస్తామని ప్రకటించినా క్షేత్ర స్థాయిలో అది కార్యరూపం దాల్చలేదు. గతేడాది రబీ సీజనులో అకాల వర్షాలకు అపరాల పైరు దెబ్బతినగా ఉచితంగా విత్తనాలు అందిస్తామన్న ప్రభుత్వ ప్రకటన ,ప్రకటనకే పరిమితమైంది. గత అనుభవాన్ని దష్టిలో పెట్టుకుని రైతులు చేతికి అందిన నారును అధికధర చెల్లించైనా కొనుగోలు చేస్తున్నారు. నారుకోసం పొలాలను జల్లెడపడుతూ నారు కనిపిస్తే ధరను లెక్కచేయకుండా ఎగరేసుకుపోతున్నారు. అదేవిధంగా ఈఏడాది అధిక సంఖ్యలో"వెద"పద్ధతిన వరి సాగు చేసిన పొలాలలో కొన్నింట్లో అధికంగా నీరు నిలబడి మొలక దెబ్బతింది. దీంతో ఆ రైతులు కూడా కూలీలతో నాటు వేయించుకోవడానికి పొలాలు దమ్ము చేయించుకుని వరి నారు కోసం తంటాలు పడుతుండటంతో వరినారుకు మరింత డిమాండ్ ఏర్పడింది. ఈ పరిస్థితులలో మొవ్వ, పమిడిముక్కల, గూడూరు, బందరు, ఘంటసాల, పామర్రు తదితర మండలాల్లో గల వరినారును వ్యయప్రయాసలకోర్చి ఆటోలు, ట్రాక్టర్ల పై తెచ్చుకుని ఖరీఫ్ సీజన్ను కొనసాగిస్తున్నారు.

అధిక ధరకు వరి కొనుగోలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: రైతులకు వరి విత్తనాలు సమయానికి అందక పోవ డంతో ఇతర ప్రాంతాల నుండి అధిక ధరకు కొనుగోలు చేసుకుని ఎద జల్లుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరి పంట పూర్తిగా నీట మునిగి రైతుల నష్టపోయారు. దీనిపై ప్రభుత్వం నేటి ఎటువంటి సహాయక చర్యలు తీసుకోలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే 80 శాతం సబ్సిడీతో అందిస్తున్న విత్తనాలు ముందుగా రైతులు పేర్లు నమోదు చేసుకుంటేనే వారికి అందుతాయని అధికారులు అంటున్నారు. రైతులు పేర్లు ఇప్పుడు నమోదు చేసుకుంటే వారు విత్తనాలు అందించే సమయం జాప్యం అవుతుందనే ఉద్దేశంతో ఇతర ప్రాంతాల నుండి వరి విత్తనాలను కొనుగోలు చేసుకుని ఎదజల్లుతున్నారు. మరికొందరు సెంటు నారుమడి రూ.2500 కొనుగోలు చేసుకుని నాట్లు వేస్తున్నారు. సబ్సిడీపై ప్రభుత్వం ఇస్తున్న విత్తనాలను ఆర్బికే కేంద్రాల ద్వారా వెంటనే రైతులకు అందిస్తే రైతులకు ఉపయోగ ఉంటుందని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెన్నేరు ప్రభాకర రావు కోరారు.

విద్యుత్ ఉద్యోగుల ధర్నాకు అనుమతి లేదు : సిపి

ప్రజాశక్తి-విజయవాడ

విద్యుత్ ఉద్యోగుల జెఎసి, ఇతర విద్యుత్ సంఘాలు తలపెట్టిన చలో విద్యుత్ సౌధ, మహాధర్నా కార్యక్రమానికి ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా పేర్కొన్నారు. ఈ మేరకు తన చాంబర్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలను అతిక్రమించి ఆందోళన నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ నెల 8న ఎపి విద్యుత్ ఉద్యోగుల జెఏసి, ఇతర విద్యుత్ సంఘాలు విజయవాడ ఛలో విద్యుత్ సౌధ , మహాధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు స్థానిక పోలీస్ అధికారుల వద్ద నుండి, ప్రభుత్వం నుండి ఏ విధమైన అనుమతులు లేవన్నారు. విజయవాడ నగరంలో సెక్షన్ 144 సిఆర్.పి.సి., పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఎస్సెన్సియల్ సర్వీసెస్



మెయిన్టినేన్స్ యాక్ట్ (ఎస్మా) అమలులో వుందన్నారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కూడా ఎస్సెన్సియల్ సర్వీసెస్ అని, ఎస్మా చట్టం అమలులో వుంటుందన్నారు. ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి.నెంబరు 54 ద్వారా అన్ని ఎలక్ట్రిసిటీ ట్రాన్స్మిషన్ కార్పోరేషన్లలో ఎస్మా చట్టాన్ని ఉదహరిస్తూ ఎలక్ట్రికల్ ట్రాన్స్మిషన్ కార్పోరేషన్‌లో ఉన్న మూడు ట్రాన్స్మిషన్ కంపెనీలు ఎపిఇపిడిసిఎల్, ఎపిఎస్‌పిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్, ఎపి జన్‌కోలో పని చేస్తున్న వారుఎటువంటి సమ్మెలు చేయకుండా గత మే 10న ఆరు నెలల పాటు నిషేదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ధర్నాలో పాల్గొంటే అటువంటి వారిపై ఎస్మా చట్టం నిబంధనల ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అంతేగాక ఎవరయితే నిషేదాజ్ఞలు ఉల్లంఘిస్తారో అటువంటి వారిపై ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం సెక్షన్ 143, 427, 452, 283, 341, 506, 120,149 క్రింద, పిడిపిపి చట్టం 3 క్రింద కఠిన చర్యలు, ఆంధ్రప్రదేశ్ కండక్ట్ రూల్స్ ప్రకారం శాఖా పరమైన క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసుశాఖకు తెలిసిన సమాచారం ప్రకారం కొంతమంది బయటి వ్యక్తులు ఈ ధర్నా కార్యక్రమములో చేరి హింసకు పాల్పడే అవకాశం ఉందన్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయని అన్నారు.నగరంలో 2000 మంది పోలీస్ సిబ్బంది, సి.సి.కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, విడియోగ్రఫి తదితర వాటి ద్వారా పటిష్టమైన నిఘా పెట్టి, పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆదివారం నుంచి విజయవాడ వైపు వచ్చు వాహనాలు అన్నింటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.

మొదటిపేజీ తరువాయి

మహిళలపై హింసను సహించం



కళారూపాలతో ప్రజల్ని చైతన్యం చేస్తున్న కళాకారులు

ఫాస్ట్ ట్రాక్ పోర్టుల ద్వారా త్వరగా విచారించి కఠినంగా శిక్షించాలన్నారు. హింస, అశ్లీలత, అసమానతలను ప్రేరేపించే చలనచిత్రాలు, టివి సీరియల్స్ ఇంటర్నెట్ కార్యక్రమాలు నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శులు వై.సత్యవతి, సిహెచ్.రమణి, కృష్ణాజిల్లా కార్యదర్శి వీరమాచినేని జ్యోతి, ఉపాధ్యక్షులు బి.కీర్తి, మచిలీపట్నం నగర అధ్యక్ష, కార్యదర్శులు విజయలక్ష్మి, సుజాత, సిఐటియు నగర అధ్యక్షులు బూర సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, పట్టణ పౌర శాఖ అధ్యక్షులు కొడాలి శర్మ, ఐద్వా నాయకులు భవాని, పద్మ, లక్ష్మి, వేణుకుమారి, నెమ్మది నాగమణి, ప్రశాంతి, కళాకారులు వెంకటలక్ష్మీ, విజయ లక్ష్మి, విజయ, సుజాత, దుర్గ పాల్గొన్నారు.

ఆదాయ వనరుల పెంపునకు కృషి

పెట్రోలు బంకులు ఏర్పాటు చేస్తామని కంపెనీలు చెబుతున్నాయి. లీజు గడువు పొడిగింపుకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక అందించాం. ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఆ తర్వాత లీజులు ఒప్పందాలు పూర్తయి పెట్రోలు బంకులు ఏర్పాటు జరుగుతుంది.

ప్రశ్న: జడ్పీ ఆస్తులు ఎన్ని ఉన్నాయి? వాటి రక్షణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: ఉమ్మడి జిల్లాలో 1600 ఎకరాల ఆస్తులున్నాయి. అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కొన్ని చోట్ల ఆక్రమణలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. అక్రమణలను తొలగించేందుకు చర్యలు చేపడతాం.

ప్రశ్న: జడ్పీ కాంప్లెక్స్‌లు ఎక్కడ ఉన్నాయి?

జవాబు: మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డల్లో కాంప్లెక్స్‌లున్నాయి. మచిలీపట్నం, మైలవరంలో నూతనంగా కాంప్లెక్స్‌ల నిర్మాణం జరుగుతోంది. కాంప్లెక్స్‌లు నిర్మాణంతో అద్దెలు ద్వారా మరికొంత ఆదాయం సమకూరుతుంది.

ప్రశ్న: జడ్పీ నిధులతో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి?

జవాబు: సిసి రోడ్ల నిర్మాణం, అంగన్‌వాడీల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది. ఒక్కో జడ్పిటిసికి రూ. 20 లక్షలు కేటాయించారు. ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాలోని 41 సిడబ్ల్యూసి స్కీంల నిర్వహణ, సిబ్బంది వేతనాలు తదితరాలకు ఎక్కువగా ఖర్చు పెడుతున్నాం. అవసరమైన ప్రాంతాల్లో తాగునీటి పథకాలకు నూతన పిల్టర్‌బెడ్‌ల ఏర్పాటుకు కేటాయింపులు జరిగాయి.

ప్రశ్న: బదిలీలు, ప్రమోషన్‌లు జరిగాయా?

జవాబు: జడ్పీకి సంబంధించి మొత్తం 1400 మంది వరకు ఉద్యోగులు, సిబ్బంది పనిచేస్తున్నారు. 360 స్కూల్స్‌లో రికార్డు అసిస్టెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు ఉన్నారు. బదిలీలు, ప్రమోషన్‌లు గతంలోనే పూర్తయ్యాయి. బదిలీలు, ప్రమోషన్‌ల పూర్తి పారదర్శకంగా జరిగాయి.

ప్రశ్న: జడ్పీలో నిర్ణయాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నారా?

జవాబు: జడ్పీలో ప్రజాప్రతినిధులు తీసుకున్న నిర్ణయాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. గత సమావేశంలో 15 శాఖలకు సంబంధించి నిర్ణయాలు జరిగాయి. జడ్పీలో చర్చకు వచ్చిన అంశాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులకు ఏటిఆర్‌లు సమర్పించాలని సూచించాం.

నవరత్నాల్లో భూపంపిణీని చేర్చాలి

ప్రజాశక్తి-తిరువూరు: భూ పంపిణీ విధానాన్నీ నవరత్నాల్లో చేర్చాలని, అసైన్డ్ భూములను అమ్ముకొనే హక్కును రద్దు చేయాలని తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాలపై ఆదివారం జరిగిన చర్చా వేదికలో దళిత, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 54 వేల ఎకరాల భూములను భూమిలేని పేదలకు అసైన్మెంట్ చేయడానికి రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించిందని, కానీ ఎవరికి హక్కు కల్పించాలనేది ఆర్డినేషన్‌లో లేదని తెలిపారు. అసైన్‌మెంట్ అయిన 20 ఏళ్ల తర్వాత పూర్తి హక్కు పేరుతో భూస్వాములు, వ్యవసాయేతరులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అసైన్మెంట్ భూములను కొనుగోలు చేసే అవకాశం ఇవ్వడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.నాగరాజు అన్నారు. ఇప్పటికే జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో సుమారు రూ.లక్ష ఎకరాలు పైగా



సాగుభూమి రియల్ ఎస్టేట్ వెంచర్ల వేశారని ఆయన తెలిపారు. మరోవైపు వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల వలసలు వెళుతున్నారని ఈ పరిస్థితులు మారాలంటే సాగు చేసే వారి చేతిలో భూమి ఉండాలని వ్యవసాయం గిట్టుబాటయ్యేలా మద్దతు ధరలు రావాలని అలాంటి ప్రత్యామ్నాయ విధానాల కోసం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తన విధానాన్ని ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో పేదలకు భూ పంపిణీ చేయడానికి వేలాది ఎకరాల సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.శివనాగరాణి, కోట కళ్యాణ్, మేకల నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విధానాలతో ప్రజలపై భారాలు

వన్‌టౌన్‌లో కార్మిక సంఘాల మానవహారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: కార్పొరేట్ విధానాలు అవలంభిస్తోన్న మోడీ ప్రజలపై భారాలు మోపుతున్నారని, ఈ విధానాలను ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త ప్రదర్శనలను విజయవంతం చేయాలని కోరుతూ విజయవాడ వన్‌టౌన్ వస్త్రలత వద్ద అదివారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, ఎఐటియుసి నగర కార్యదర్శి ఎం.సాంబశివరావు, ఎఐఎఫ్‌టియు నాయకులు లక్ష్మణ, ఐఎఫ్‌టియు నాయకులు ఎ.రవిచంద్ర, రామకృష్ణ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, గ్యాస్, విద్యుత్, రవాణా, పన్నులు విపరీతంగా పెరిగాయని తెలిపారు. ప్రభుత్వ రంగం అమ్మటం, లీజు కివ్వటం చేసి ప్రజల ఆస్తులు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దు చేసి కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కోడ్‌లు తీసుకొచ్చారన్నారు. మోడీని గద్దె దింపితేనే దేశానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ఎం.వి సుధాకర్, ఇ.వి.నారాయణ, కె.దుర్గారావు, ఎం.సీతారాములు, ఎఐటియుసి కొట్టు రమణ, ఐఎఫ్‌టియు పెద్దిరాజు, మునిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టు మాఫీకి శానిటరీ ఇన్‌స్పెక్టర్ యత్నాలు

ప్రజాశక్తి-విజయవాడ: విఎంసి ప్రజారోగ్య విభాగంలో డబ్బు, పలుకుబడి ఉంటే... ఎటువంటి సమస్యాగానీ, ఉద్యోగం పోతుందనే భయంగానీ ఉండదని... తాత్కాలికంగా పక్కన పెడతారు.. మరేమి కాదనే ధోరణి ఒక శానిటరీ ఇనిస్పెక్టర్ వ్యవహారంలో ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలు విధితం చేస్తున్నాయి. విధుల నుంచి తప్పించి, పక్కన పెట్టిన కృష్ణలంక 20వ డివిజన్ శానిటరీ ఇనిస్పెక్టర్ వ్యవహారశైలి విఎంసి ప్రజారోగ్య విభాగంలో హాట్‌టాఫిక్‌గా మారింది. బాలికపై అత్యాచారం కేసులో శానిటరీ మేస్త్రి నాగేశ్వరరావుతో పాటు, ఎంత డబ్బు అయినా (ఐదు లక్షలు) వెచ్చించి అతనిపై కేసు లేకుండా మాఫీ చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసిన డివిజన్ శానిటరీ ఇనిస్పెక్టర్ జమలయ్యాబాబుపై సీరియస్ యాక్షన్ తీసుకోకుండా, తాత్కాలికంగా విఎంసి అధికారులు ఎస్‌ఐను పక్కన పెట్టగా, విఎంసి ప్రధాన కార్యాలయం పరిధిలోనే మేస్త్రికి వేరే పని అప్పగించినట్లు తెలిసింది. అయితే చిన్నారిపై అత్యాచారయత్న ఘటన మీడియాలో ఫోకస్ అవ్వడంతో ఘటనకు బాధ్యులయిన మేస్త్రి, ఎస్‌ఐపై ఉన్నతాధికారులు చర్య తీసుకోకుండా ఉండటానికి వీలు లేకుండా పోయింది. విఎంసిలో కానీ, బయట కానీ ఎస్‌ఐ కున్న పలుకుబడితో ఏదో రకంగా మళ్లీ జాబ్‌లో చేరేందుకు అన్ని రకాలుగా విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. జరిగిన ఘటన పట్ల స్పందించి కఠినంగా వ్యవహరించి, తగిన శిక్ష విధించాల్సిన సంబంధిత ఉన్నతాధికారులు వేచి చూసే ధోరణితో వారిద్దరినీ (నాగేశ్వరరావు, జమలయ్యాబాబు) తాత్కాలికంగా విధుల నుంచి పక్కన పెట్టారు. అయితే ఈ వ్యవహారంపై కమిషనర్ ఆదేశాల మేరకు జరిగిన ఘటనపై విచారణ జరిపించడానికి విఎంసిలోని పాలనా పరమైన విభాగంనకు చెందిన ముఖ్యమైన ఒక ఉన్నతాధికారి ఒకరు, టౌన్‌ప్లానింగ్ విభాగంలోని డిసిపి స్థాయి మరొక అధికారిని నియమించారు. విచిత్రకరమైన విషయం ఏమిటంటే నిందితుడయిన నాగేశ్వరరావుతో పాటు కేసు మాఫీ చేయడానికి డబ్బు పరంగా అతనికి సహకరించిన శానిటరీ ఇనిస్పెక్టర్‌పై సమగ్రమైన విచారణ చేయకుండా, ఘటన వీగిపోయి, వారు బయటపడే విధంగా అధికారులు రిపోర్టు ఇచ్చే విధంగా ఎస్‌ఐ వివిధ రూపాల్లో మేనేజ్‌చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే శానిటరీ ఇనిస్పెక్టర్‌గా రాక ముందు జమలయ్యాబాబు తొలుత బందర్ రోడ్డు ఏరియాలో శానిటరీ మేస్త్రిగా పని చేసే సమయములో అప్పటి నగర కమిషనర్‌ను తనదైన శైలిలో అన్ని విధాలుగా కాకపట్టి, (పాత 13వ డివిజన్ కాంధారి హోటల్ ఏరియా) శానిటరీ ఇనిస్పెక్టర్‌గా వేయించుకున్నట్లు తెలిసింది. ఇనిస్పెక్టర్‌గా పని చేస్తున్న క్రమంలో పాత 13వ డివిజన్‌శానిటరీ ఇనిస్పెక్టర్ కార్యాలయంలో డిశంబర్ 31వతేదీన అర్ధరాత్రి ఇతను స్వయంగా కార్యాలయంలో డాన్స్‌లు, చిందులేస్తూ చేసిన వీడియో వైరల్ అవ్వడం, అది ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో ఆ సమయములో ఇతన్ని ఎస్‌ఐ విధుల నుంచి కొద్దిరోజుల పాటు పక్కన పెట్టారు. ఆతరువాత ఏదో ఒక రకంగా ఉన్నత స్తాయిలో మేనేజ్ చేసుకొని మరలా ఎస్‌ఐ పోస్టు తెప్పించుకున్నాడు. ఈ క్రమంలోనే 20వ డివిజన్ శానిటరీ ఇనిస్పెక్టర్‌గా వచ్చాడు. వచ్చిన కొద్ది కాలానికే ఈ డివిజన్ మేస్త్రీ వ్యవహరించిన తీరును తప్పుపట్టి, అతన్ని మందలించాల్సిన ఎస్‌ఐ, దానికి విరుద్దంగా ఐదు లక్షల వరకు డబ్బులు ఖర్చు చేసి, ఈ ఘటనలో కేసు లేకుండా మాఫీ చేయబోయి, చివరకు తన విధుల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఆయా విభాగాల్లోని అధికారులు, విఎంసిలో రాజకీయ పలుకుబడిన కల్గిన వారిని డబ్బు, ఇతర అనేక రూపాల్లో మేనేజ్ చేసి ఎస్‌ఐ పోస్టును ఏదో రకంగా సాధించాలనే ప్రయత్నాల్లో జమలయ్యాబాబు జోరుగా వ్యవహారాలు నడుపుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకూలిస్తే త్వరలోనే ఇతనికి ఏదో ఒక డివిజన్ శానిటరీ ఇనిస్పెక్టర్‌గా పోస్టు వేసే అవకాశాలు మెండుగా ఉన్నట్లు స్వయంగా ప్రజారోగ్య విభాగంలోని పలువురు ఉద్యోగులు చెబుతున్నారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని కరపత్రాల పంపిణీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న కార్యకర్తలు

ప్రజాశక్తి-విజయవాడ : మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని కోరుతూ కృష్ణలంక 21వ డివిజన్‌లోని పలు చర్చీలలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు కరపత్రాలను విస్తృతంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మార్చిన ప్రధాని మోడీ ఒక్క నిమిషం కూడా ఆ పదవిలో ఉండటానికి అర్హుడు కాదని పేర్కొన్నారు. తక్షణం ఆ రాష్ట్ర సిఎంను బర్తరఫ్ చేయాలని డిమాండ్‌చేశారు. మూడు మాసాల నుంచి మణిపూర్‌లో రెండు తెగల మధ్య కారు చిచ్చులా భయంకరమైన పరిస్థితులు ఉంటే వాటిని శాంతింప చేయకుండా కేంద్రంలోని మోడీ, ఆ రాష్ట్ర ప్రభుత్వం సోద్యం చూస్తుందని అన్నారు. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన ఘటన పట్లసుప్రీంకోర్టు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మానవ హక్కులు ఉల్లంఘించబడ్డాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికయినా మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేందుకు తక్షణమే అన్ని రాజకీయ పక్షాలతో కమిటీని వేసి ఆ రాష్ట్ర ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోరాడ రమణ, ఎ లక్ష్మణ, కె శివాజీ, కె సత్యం, చిన సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

- అఖిలపక్ష, కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించటానికి కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, అన్ని రంగాల ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక సంఘాల నాయకులకు మాజీమంత్రి కొల్లు రవీంద్ర పిలుపు నిచ్చారు. టిడిపి, టియన్‌టియుసి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఈశ్వర్ రెసిడెన్సీలో అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అనాలోచిత విధానాలతో కార్మికులు, ప్రజలు అసంతృప్తి చెందారని. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కార్పొరేట్లకు దోచిపెడు తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుంటే మరోవైపు ప్రజల ఆదాయాలు పడిపోతున్నాయని, ఇదే విధానాలను కొనసాగిస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, అందుకే జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపు నిచ్చారు. మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ , జనసేన నియోజక వర్గ ఇంఛార్జి బండి రామ కృష్ణ, సిపిఐ నాయకులు లింగం పిలిఫ్, టిడిపి,రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య , రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గొట్టుముక్క రఘురామ రాజు, బీఎస్పీ, సి పి ఐ, సిపిఎం, ఇతర పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గృహ సమితి ఆరాధన

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి రక్షణ సైన దేవాలయంలో ఆదివారం గృహ సమితి ఆరాధన ఘనంగా నిర్వహించారు. మేజర్ గుండ్రాజవరపు విజయ్ కుమార్, మేజర్ రూతు కుమారి, ఆధ్వర్యంలో స్త్రీలు ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు అనంతరం శిశు ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గృహ సమితి సభ్యులు పీక పద్మ గుమ్మడి ఏసు మరియమ్మ దగాని గ్రేస్ బండి ఉదయ కుమారి వల్లవరపు తారాబాయి రుద్రపాటి సీతమ్మ నత్త మరియమ్మ గుమ్మడి లూధి అమ్మ మరియు సంఘ సభ్యులు దగాని జోసెఫ్ నత్తా భూషణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్మినెంట్ ఎఎల్‌ఒను నియమించాలని ధర్నా



ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి - తిరువూరు : తక్షణమే తిరువూరు లేబర్ ఆఫీస్‌కు పర్మినెంట్ ఎఎల్‌ఒను ఏర్పాటు చేయాలని తిరువూరు నియోజవర్గ బిల్డింగ్ వర్కర్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో తిరువూరులో ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయం ముందు కార్మికులు ఆదివారం ధర్నా చేశారు. అనంతరం ఆఫీస్ ఇంచార్జ్ పవన్‌కు, తొమ్మిదో వార్డు కౌన్సిలర్ మూడు దుర్గారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.అప్పారావు, పిల్లి నరసింహారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పనిచేయించాలని, సంక్షేమ బోర్డు ద్వారా పెండింగ్‌లో ఉన్న క్లైమేట్ తక్షణమే పరిష్కరించాలని, జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత బిల్డింగ్ సంక్షేమ బోర్డునులో ఉన్న క్లైమును నిలుపుదల చేస్తూ తెచ్చిన సర్కులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనివల్ల భవన నిర్మాణ కార్మికుల సమస్యలు అఘోరంగా ఉన్నాయని, ప్రమాదంలో మతిచెందినా, అంగవైకల్యం ఏర్పడిన కార్మికుల కుటుంబాలకు పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గుర్తింపు కార్డులు కూడా ఇవ్వడం లేదన్నారు. సిఐటియు నాయకులు జెట్టి వెంకటేశ్వరావు, ఎస్‌వి భద్రం, బి.వెంకటేశ్వరావు మాట్లాడుతూ తిరువూరులో పర్మనెంట్ లేబర్ అధికారిని ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు కార్మిక శాఖ కార్యాలయం తీసి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల యూనియన్ నాయకులు కె. చెన్నారావు, ఎన్.వేలాద్రి, బద్రి అప్పారావు, ఎస్. వెంక టేశ్వరావు, రాము, రామకృష్ణ, యలగందల ఉమా, శ్రీను, షేక్ ఉద్దన్, సాహెబ్, జి.లక్ష్మారె డ్డి, జి.సుబ్బారావు, శ్రీను కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గద్దర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ప్రజాశక్తి-గన్నవరం : కారంచేడులో 1985లో దళితుల పై హత్య కాండకు వ్యతిరేకంగా పోరాడి న ప్రజా ఘాయకులు గద్దర్‌ను కోల్పోవడం రెండు తెలుగు రాష్ట్రాలకు, ప్రజా కళలకు తీరని లోటు అని ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గద్దర్ కుటుంబం కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ ప్రజా గాయకులు బడుగు, బలహీన వర్గాల ఆకలి కేకలను కళ్ళకు కట్టినట్లు గా పాట రూపం లో వినిపించిన గద్దర్ అన్న మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న గద్దర్(గుమ్మడి విఠల్ రావు) ఆత్మ కు శాంతి చేకూరాలని కోరారు. ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కొండ బాబు, రామినేని రవిబాబు, నాగలక్ష్మి తదితరులు గద్దర్ మతి పట్ల సంతాపం తెలిపారు. అలాగే ప్రజా కళాకారుడు గద్దర్ మృతి చెందడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని గన్నవరం ఎంపీపీ అనగాని రవి తెలిపారు. ఆయన మతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. అనేక ఉద్యమాలు, ఇటీవలి తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఎన్నో పాటలతో ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. ప్రజాశక్తి - గుడివాడ : ప్రజాగాయకుడు గద్దర్ (74)కు గుడివాడ సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం తమ సంతాపాన్ని తెలియజేశారు. తన పాటలతో ప్రజాగాయకుడిగా గుర్తింపు పొందిన గద్దర్ ప్రజాయుద్ధనౌకగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి అధ్యక్ష, కార్యదర్శులు లంకా సురేంద్ర, మాల్యాద్రి, నవ్యాంధ్ర దళిత సేన అధ్యక్షులు గుమ్మడి సురేష్ లు తమ సంతాపాన్ని ప్రకటించారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : గద్దర్ మృతి పట్ల మాజీ ఉపసభాపతి మండలి బుద్ద ప్రసాద్ సంతాపం తెలియజేశారు. గద్దర్ మతి వార్త దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. తన గళంతో ప్రజల ను కదిలించిన గద్దర్ మతితో ప్రజా ఉద్యమాల్లో పౌర హక్కుల పోరాటాల్లో ఒక శకం ముగిసినట్లు అయిందన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం



పెదపారుపూడిలో...

ప్రజాశక్తి-గన్నవరం : స్నేహమంటే భుజాల మీద చేతులు వేసి నడవడమే కాదు.. ఎన్ని కష్టాలు వచ్చినా 'నీ వెనకే నేనున్నా అని భుజం తట్టే వాడే స్నేహితుడు అని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణమూర్తి అన్నారు. ఆదివారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జీవితంలో అత్యంత ప్రియమైన వ్యక్తులు, విలువైన వ్యక్తులు స్నేహితులు అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు అని పేర్కొన్నారు. స్నేహితులకు రక్షాబంధన్ కట్టి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజాశక్తి పెదపారుపూడి : అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఒకరికొకరు స్నేహపూర్వక శుభాకాంక్షలు ఆదివారం తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ సోమేశ్వరరావు ను ఆయన స్నేహితులు ప్రత్యేకంగా తన గృహంలో ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విషయమై గోళ్ల మాట్లాడుతూ ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చిన మారనిది మార్పు రానిది నిజమైన స్నేహం అని అన్నారు. పేద ధనిక తేడా లేనిది, కుల మత భేదం లేనిది, బంధుత్వం కన్నా గొప్పది నిజమైన స్నేహం ఒక్కటేనని ఆయన వివరించారు. కానీ నేటి కాలంలో స్నేహం స్వార్థముతో సాగుతుందని రాజకీయంగా, వ్యాపారంగా, ఉద్యోగంగా, వ్యవసాయంగా, ఏ రంగంలోనైనా స్నేహం విలువ తగ్గుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాశక్తి-గుడివాడ : తారకరామా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక శ్రీనిత్య ఆయుర్వేద వైద్యశాల లో స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. పూర్వాధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి, కార్యదర్శి మట్టుపల్లి బలరామ్, ఉపాధ్యక్షులు కొల్లిపర సాయిసుబ్రహ్మణ్యం, దోరడ్ల శ్యాంబాబు, చిన్నం గంగాధరరావు, స్వామి రామమోహనరావు, పి.నాంచారయ్య, బి.రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఘంటసాల చరిత్ర ఘనమైనది

- ప్రముఖ రచయిత డాక్టర్ మాచవరపు ఆదినారాయణ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల చరిత్ర ఎంతో ఘనమైనదని, ఇటువంటి పురాతన గ్రామాన్ని సందర్శించటం చాలా ఆనందంగా ఉందని ఆంధ్రా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్, ప్రముఖ రచయిత డాక్టర్ మాచవరపు ఆదినారాయణ అన్నారు. ప్రముఖ శైవ బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్న ఘంటసాల గ్రామాన్ని ఆదినారాయణ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బౌద్ధ స్తూపం, బౌద్ధ మ్యూజియం, శ్రీ బాలపార్వతి సమేత జలధీశ్వర స్వామివారి ఆలయంలో ఏకపీఠం పై కొలువైయున్న శివపార్వతులను దర్శించుకుని ఘంటసాల గ్రామ వారసత్వ చిహ్నాలైన గౌతమ బుద్ధుడు, ఘంటసాల వెంకటేశ్వరరావు, శివుని విగ్రహాలు సందర్శించారు. అనంతరం ఆదినారాయణ మాట్లాడుతూ ఘంటసాలలో 2వ శతాబ్దపు బౌద్ధ స్థూపాన్ని, పురావస్తు మ్యూజియం సందర్శించానని, ఘంటసాల చరిత్ర ఎంతో ఘనమైనదని, ఇటువంటి పురాతన గ్రామాన్ని సందర్శించటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏడు ఖండాలు, 14 దేశాలు, 30000 కిలోమీటర్లు ప్రయాణించిన యాత్రికుడు, భ్రమణ కాంక్ష, కాలి బాటలు నా స్వర్గ ద్వారాలు, భూభ్రమణ కాంక్ష, తెలుగు వారి ప్రయాణాలు వంటి పుస్తకాలను రచించిన డాక్టర్ మాచవరపు ఆదినారాయణకు కృష్ణా జిల్లా మాజీ వైస్ చైర్మన్ గొరిపాటి వెంకట రామకృష్ణ, మన ఘంటసాల నెట్ నిర్వాహకులు రాజేష్ వేమూరి ఘంటసాల లోని అన్ని ప్రదేశాలు చూపించి శాలువతో సత్కరించి జ్ఞాపికను, ఘంటసాల చరిత్ర పుస్తకాన్ని అందచేశారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట పంచాయితీ జానకిరాంపురం బీసీ కాలనీకి చెందిన తల్లి కూతురు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతిచెందారు. వారి కుటుంబం ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుని బంటిమిల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో 18 వేల రూపాయలు నగదు, ఒక బియ్యం కట్టను ఆ కుటుంబానికి అందజేశారు.

గ్రామీణ వైద్యులకు అవగాహన

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక వివిఎస్ గ్రాండ్ ఫ్యూజెన్ హాల్లో ఆదివారం అశ్విని హాస్పిటల్స్, గ్రామీణ వైద్యుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ టి పవన్ కుమార్, డాక్టర్ కె సాయి శివభావన మాట్లాడుతూ రోగులకు శస్త్ర చికిత్స అవసర విధానాన్ని గ్రామ వైద్యులు ఎలా గుర్తించాలో అవగాహన కల్పించారు. ప్రథమ చికిత్సలో భాగమైన రోగ నిర్ధారణకు సంబంధించి కూలంకష వైద్య విధానాన్ని వివరించారు. మారిన జీవన విధానాన్ని బట్టి కాలంతో వచ్చే సీజనల్ వ్యాధులు ముఖ్యంగా ప్రథమ చికిత్స విధానంలో ఎంత వరకు పాల్గొనాలలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు బి ఆర్ ఆంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎంఎస్ రాజా, జిల్లా అధ్యక్షులు డా. కె కృష్ణమూర్తి, నాగేంద్ర ఉస్మాన్ సిహెచ్ సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు డా. సత్తార్, జిల్లా సలహా కమిటీ డా. కె నాగ మల్లేశ్వర రావు పాల్గొన్నారు.

చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి - భవానీపురం : ప్రజాదరణ కోల్పోయిన చంద్రబాబు తన ఇష్టంవచ్చినట్లు దాడులకు తెలుగుదేశం పార్టీ నాయకులను ఉసిగొల్పుతున్నారని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. ఆదివారం భవానీపురంలోని వైసీపీ ఎన్టీఆర్ జిల్లాపార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి చంద్రబాబు శవయాత్ర చేసి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం చేశారన్నారు. పలువురు వైసీపీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవాడలో 'ప్రేమ్‌కుమార్' సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో ప్రేమ్ కుమార్ చిత్ర యూనిట్ సందడి చేసింది. హీరో సంతోష్ శోభన్ నటించిన ప్రేమ్‌కుమార్ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా బందర్‌రోడ్‌లోని ఒక హోటల్లో చిత్రయూనిట్ ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ విజయవాడ నగరం నుంచి తమ చిత్రం ప్రమోషన్ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని, తన చిత్రాలన్నీ విజయవాడ నుంచే ప్రమోషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. తాను నటించిన ప్రేమ్‌కుమార్ చిత్రం ఈనెల 18న థియేటర్లలో విడుదల కానుంది అని తెలిపారు. పెళ్లి కోసం పాట్లు పడే క్యారెక్టర్‌లో తాను కొత్తగా కనిపించనున్నానని తెలియజేశారు. ఈ చిత్రంలో కామెడీ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుందని చెప్పారు. ఈ చిత్రంలో రాశిసింగ్, రుచిత ఇద్దరు హీరోయిన్లు ఉన్నారని వారిలో ఎవరితో పెళ్లి జరుగుతుంది అనేది సినిమా చూస్తే తెలుస్తుందని అన్నారు. ఈ చిత్రంలో నటించిన నటీనటులందరూ వారి పాత్రకు తగిన న్యాయం చేశారని, ప్రేక్షకులు ఈ చిత్రాన్ని తప్పక వీక్షించి తమను ఆదరించాలని ఆయన కోరారు. దర్శకుడు అభిషేక్ మహర్షి మాట్లాడుతూ ఈ చిత్రాన్ని కామెడీ ఎంటర్టైనర్‌గా నిర్మించారని పేర్కొన్నారు. తదనంతరం హీరోయిన్ రాశిసింగ్ మాట్లాడుతూ తన మొదటి చిత్రం సంతోష్ శోభన్‌తో నటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు అభిషేక్ మహర్షి తనకు మంచి క్యారెక్టర్ ఇచ్చారని క్యారెక్టర్‌కు తగిన న్యాయం చేశానని అనుకున్నట్లు చెప్పారు. 18వ తేదీన రిలీజ్ అవుతున్న తమ చిత్రాన్ని ప్రేక్షకులు ఆచరించి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం



దర్శకుడు అభిషేక్ మహర్షి మాట్లాడుతూ తాను గతంలో పలు చిత్రాల్లో నటించారని ఆ అనుభవంతో దర్శకుడుగా మారి ప్రేమ్ కుమార్ చిత్రాన్ని నిర్మించాలని చెప్పారు. హీరో సంతోష్ శోభన్ మరో నటుడు కష్ణ చైతన్యకు మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని అన్నారు. ఈ సినిమాలో పెళ్లి కోసం హీరో పడే పాట్లు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాయని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో హీరోయిన్ రుచిత ,సహనటుడు కష్ణ చైతన్య,, కథా రచయిత అనిరుద్ కష్ణమూర్తి పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో పోతిన వెంకట మహేష్, తదితరులు

నగరాల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భావి తరాల భవిష్యత్తు కోసం నగరాల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం అభినంద నీయమని జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ అన్నారు. ఆదివారం చిట్టినగర్‌లో నగరాల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్ మాట్లాడుతూ నూతన నగరాల సంక్షేమ సంఘంనకు సహకారం అందిస్తామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో నగరాలకు అధికార పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని, అనేక ఆస్తులను కొట్టేయాలని చూశారని, తాను పార్టీ ,మీ అందరి సహకారంతో పోరాటం చేసి న్యాయం జరిగేలా చూసామని అన్నారు. వాటిలో ప్రధానంగా భోగవల్లి సత్రం ట్రస్ట్ భూములు, దుర్గా కోపరేటివ్ బ్యాంక్ , మరుపిళ్ల చిట్టి కార్యాలయం సమస్యలు వంటి అంశాలను వివరించారు.నిధులు లేని నగరాల కార్పొరేషన్ వలన ఉపయోగం ఏమిటో ప్రభుత్వం వారే సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లి నీలం, తమ్మిన రఘు, తొత్తడి భరత్, బెనర్జీ, బాయన శేఖర్ బాబు, పైలా పవన్, సుకాశి భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి తొత్తడి భరత్ అధ్యక్షత వహించగా తీర్మా నాలను కొరగంజి వెంకటరమణ చదివి ఆమోదింప చేసారు.

కావేరి టైల్స్ పార్క్ ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం లోని కోర్టు రోడ్డులో ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త నర్వనేని మురళి ఆధ్వర్యంలో కావేరి టైల్స్ పార్క్ అండ్ శానిటరీ వేర్ ప్రారంభోత్సవం భారీగా నిర్వహించారు. ప్రారంభకులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శ్రీనివాస్ (నాని) విశిష్ట అతిథులుగా శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు, శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్,, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఇన్వెంట ఇండస్ట్రియల్ చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా పట్టణ శివారు బైపాస్ నుంచి భారీ ర్యాలీగా వచ్చి సీఎం రోడ్డు గాంధీ సెంటర్ నుంచి ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. రైతు పేటలో భారీ గజమాలతో కేశినేని నానికి స్వాగతం పలికారు. పట్టణంలో భారీగా ప్రారంభోత్సవ ఫ్లెక్సీ ఏర్పాట్లు చేశారు. నందిగామ పరిసర ప్రాంత ప్రజలు విజయవాడ వెళ్లే అవసరం లేకుండా అన్ని కంపెనీల టైల్స్, సానిటరీ వేర్ సామాన్లు లభ్యమవుతాయి. హోల్‌సేల్ ధరలకు రిటైల్ అమ్మకాలు చేసి, నాణ్యమైన వస్తువులను ఏర్పాటు చేస్తున్నట్లు, మా ఆహ్వానం మన్నించి విచ్చేయుచున్న పార్లమెంటు కేసినేని నానికి, విశిష్ట అతిథులుగా హాజరవుతున్న వారికి ప్రత్యేక కతజ్ఞతలు మురళి తెలిపారు.



కావేరి టైల్స్ పార్క్ ప్రారంభిస్తున్న నాని

మూఢ నమ్మకాలను విశ్వసించొద్దు

ప్రజాశక్తి - తిరువూరు : శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివద్ధి చెందిన ఆధునిక కాలంలో కూడా ఏదైనా సమస్య వస్తే విద్యావంతులు సైతం మూఢ నమ్మకాలను ఆశ్రయించడం విచారకరమని జెవివి మండల అధ్యక్షుడు కె.పాపారావు అన్నారు. ఆదివారం స్థానిక నాగార్జున జూనియర్ కళాశాల వసతి గహంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢ నమ్మకాల నియంత్రణపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఏదైనా అనారోగ్య సమస్య వస్తే వెంటనే వైద్యులను కలవాలని, అంతేకానీ మంత్రగాళ్లని కాదని సూచించారు. అనంతరం ఆయన ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శనతో విద్యార్థులను అలరించారు. ఈసందర్భంగా విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై జెవివి ముద్రించిన కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్య దర్శి ఎం.రాంప్రదీప్, ప్రిన్సిపాల్ కె.శేషగిరిరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాల్గొన్న సిహెచ్.బాబురావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థుల నిరవధిక సమ్మె ద్వారా ఇంజినీరింగ్‌లో ప్రవేశం సాధించామని సిపిఎం నేత సిహెచ్.బాబూరావు అన్నారు. విజయవాడ పాలిటెక్నిక్‌లో ఆదివారం జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పూర్వ విద్యార్థి, సిపిఎం నేత అయిన బాబూరావు పాల్గొని మాట్లాడారు. 1978 నుండి 81 వరకు విజయవాడ పాలిటెక్నిక్‌లో మెకానికల్ విభాగంలో విద్యను అభ్యసించిన తరుణంలో తన అనుభవాలను సభలో పంచుకున్నారు. పాలిటెక్నిక్ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శిగా తాను ఎన్నికై, ఆనాడు వంద రోజులకు పాలిటెక్నిక్ విద్యార్థిగా, విద్యార్థి సంఘం నేతగా పొందిన సామాజిక స్ఫూర్తితోనే నేటికీ ప్రజాసేవలో సాగుతున్నందుకు గర్వపడుతున్నానని తెలిపారు. దేశంలో మూడు సంవత్సరాల విద్యా కోర్సుతో సాంకేతిక నిపుణులను రూపొందించే సదుద్దేశంతో పాలిటెక్నిక్‌ల ఏర్పాటు జరిగిందన్నారు. దేశ పారిశ్రామిక అభివద్ధికి పాలిటెక్నిక్‌ల ద్వారా సాంకేతిక నిపుణులను రూపొందించిన చరిత్ర ఉందన్నారు. వివిధ సంస్థల పేరుతో పాలిటెక్నిక్ సంస్థ స్థలాన్ని కుదించటం బాధాకరమన్నారు. పాలిటెక్నిక్‌లో పలు నిర్మాణాలు



మాట్లాడుతున్న బాబూరావు

అర్ధంతరంగా నిలిచిపోవడం, నిధులు కేటాయించకపోవడం శోచనీయమని పూర్వ విద్యార్థులంతా ఉమ్మడి కృషి ద్వారా పాలిటెక్నిక్ పరిరక్షణకు, అభివద్ధికి కషి చేయాలని కోరారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎం.విజయ సారథి, పూర్వ అధ్యాపకులు భానుమూర్తి, గోపీచంద్, పూర్వ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు నాగేశ్వరరావు, నీలకంఠేశ్వరరావు, తులసిరావు, జగన్మోహన్, శ్రీనివాసరావు, రమేష్ బాబు తదితరులు మాట్లాడారు. పాలిటెక్నిక్ అభివద్ధికి, పరిరక్షణకు జరిగే కషిలో భాగస్వాములు అవుతామని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



మెడికల్ క్యాంపు ప్రారంభిస్తున్న నివాస్

ఆరోగ్యమే మహాభాగ్యం కోసం జీవన సరళి అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక ఎన్‌ఎస్‌ఎం పబ్లిస్ స్కూల్‌లో ఆదివారం మెడికల్ క్యాంప్ పెద్దఎత్తున జరిగింది. దీనికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఆరోగ్యశాఖ కమిషనర్ జె నివాస్ హాజరై మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్ల దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలను ఎప్పటికప్పుడు చేయించుకోవాలని కోరారు. మంచి ఆరోగ్యం కోసం సరైన జీవన సరళి అలవర్చుకోవాలన్నారు. సరైన ఆహార పద్దార్ధాలను, సమతుల్యంగా తీసుకోవాల న్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ మాంట్‌ఫోర్ట్ మాట్లాడుతూ... పాఠశాల స్వర్ణోత్సవాల సందర్భంగా యాజమాన్యం, పాఠశాల పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మెడికల్ క్యాంప్‌లో డాక్టర్లుగా ఎన్‌ఎస్‌ఎం పూర్వ విద్యార్థులే కావడం గమనార్హం. స్కూల్ ఉపాధ్యాయులు, కుటుంబీకులు, పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, సంబంధిత డాక్టర్లు అందుబాటులో ఉంటూ, ఆరోగ్యకరమైన సూచనలు చేశారు. సుమారు ఐదు వందల మంది వరకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాయప్పరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బాలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే జాగ్రత్తగా నిర్వర్తించాలి: కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : పారదర్శకమైన ఓటర్ జాబితా తయారీకి బూత్ లెవల్ అధికారులు (బిఎల్‌ఒ) డోర్ టు డోర్ వెరిఫికేషన్ చేయాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ ఆదేశించారు. స్థానిక దుర్గా అగ్రహారం, ఎన్‌ఎస్‌ఎం బోస్ నగర్, వాంబేకాలనీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న డోర్ టు డోర్ ఓటర్ సర్వే ప్రక్రియను ఆదివారం కమిషనర్ పరిశీలించి, సంబందిత అధికారులు, ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... స్పెషల్ సమ్మరీ రివిజన్ –2024 ఓటర్ల జాబితాకి సంబందించి డోర్ టు డోర్ సర్వేను బిఎల్‌ఓలు సమగ్రంగా చేయాలని ఆదేశించారు. విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సూపర్‌వైజర్లు, అధికారులు మరింత



ఓటుసర్వేలో కమిషనర్ స్వప్నిల్

భాధ్యతగా సర్వేని పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిలా వ్యాప్తంగా జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు బూత్ స్థాయి అధికారులు డోర్ టు డోర్ వెరిఫికేషన్ ద్వారా ఓటర్ల జాబితాను పరిశీలిస్తారన్నారు. ఒకే డోర్ నంబర్‌లో ఎక్కువ ఓట్లు ఉన్న వాటిని, జీరో డోర్ నంబర్ ఉన్న వాటిని. జంక్ క్యారెక్టర్ ఉన్నవాటిని ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. వయస్సు 100 పై బడిన వారి ఓటర్ల వయస్సు దవీకరణ పత్రాలను పరిశీలించాలన్నారు. బిఎల్‌ఓ యాప్‌లో ఎక్కడైనా సమస్య ఎదురైతే వెంటనే నగరపాలక సంస్థ ఎన్నికల విభాగ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్, ఎసిపిలు మోహన్‌రావు, జగదీష్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వీఎంసి మాజీ పిఆర్‌ఒ మారుతీశర్మకు ఎమ్మెల్యే సంతాపం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ మాజీ పిఆర్‌ఒ మారుతిశర్మ ఆదివారం స్వర్గపురి స్మశాన వాటికలో దహన సంస్కారాలు జరిగాయి. అతని మృతికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎపిఫైబర్ నెట్‌వర్క్ చైర్మన్ పి.గౌతంరెడ్డి, వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకటసత్యనారాయణ, సత్యనారాయణపురం 36 డివిజన్ కార్పొరేటర్ ఎన్‌డిఎస్ శర్వాణిమూర్తి, నగరపాలక సంస్థ మేనేజర్ బి.శ్రీనివాసరావు, పలువురు మీడియా మిత్రులు సంతాపం తెలిపారు. అతని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

అగ్నికుల క్షత్రియుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అగ్నికుల క్షత్రియుల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అగ్నికుల క్షత్రియుల సంఘం జాతీయ అధ్యక్షులు నాగిడి సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆదివారం అగ్నికుల క్షత్రియ ఆత్మీయ సమావేశం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అగ్ని కుల క్షత్రియ జాతీయ ప్రెసిడెంట్ నాగిడి సాంబశివరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 40 లక్షల మంది అగ్నికుల క్షత్రియ ఓటర్లు ఉన్నారని, అయినా ప్రభుత్వాలు వారిని చిన్నచూపు చూస్తూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో చిత్తూరు, కుప్పం, శ్రీకాకుళం, ఇచ్ఛాపురం వరకు అత్యంత వెనకబడి ఉన్న



మాట్లాడుతున్న సాంబశివరావు

తీరప్రాంతాల్లో నివసిస్తున్న తాము ఇంకా వెనుక బడే ఉన్నామన్నారు. తరాలు గడుస్తున్నా ఏ ప్రభుత్వం మమ్ములను పట్టించుకోవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాకు ఉన్న 40 లక్షల జనాభాకి 15 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. అగ్నికుల క్షత్రియులకు తగిన న్యాయం జరిగేలా డిమాండ్ చేస్తూ త్వరలోనే లక్ష మందితో మహా గర్జన నిర్వహిస్తామని సాంబశివరావు ప్రకటించారు. ముందుగా జిల్లాల వారీగా పదివేల మందితో మినీ మహా గర్జన చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చింతా రామకృష్ణ, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు గాడి రామకృష్ణ, ఎపి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో అగ్నికుల క్షత్రియులు పాల్గొన్నారు.